తెలుగు దినపత్రిక

# సిరి

People's Voice

వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

23-08-2026

ఆదివారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 196

PUBLISHED FROM HYDERABAD

పేజీలు-8 వెల:రూ.4 /–



# ఘనంగా సిరి డిజిటల్ ఛానల్ ప్రారంభోత్సవం

- సంగారెడ్డిలో సిరి డిజిటల్ ఛానల్‌తో పాటు సిరి న్యూస్ హౌస్ ప్రారంభం
- సీఎండీ శివ శంకర్ రావుకు ప్రముఖుల శుభాకాంక్షలు
- ప్రజా సమస్యలు, స్థానిక వార్తలకు ప్రాధాన్యత నిస్తామని వెల్లడి




సిరి డిజిటల్ ఛానల్‌తో పాటు సిరి న్యూస్ హౌస్‌ను సంగారెడ్డిలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరి సంస్థ ఎండీ శివ శంకర్ రావుకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

**సంగారెడ్డి, ఆగస్టు 22 (సిరి న్యూస్):** ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వేగంగా, విశ్వసనీయమైన సమాచారాన్ని అందించడమే లక్ష్యంగా సిరి డిజిటల్ ఛానల్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ వార్తలను అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై సిరి డిజిటల్ ఛానల్, సిరి న్యూస్ హౌస్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. డిజిటల్ మీడియా రంగంలో సిరి మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రస్తుత సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ప్రజలకు నాణ్యమైన సమాచారాన్ని అందించడంతో పాటు, ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సిరి డిజిటల్ ఛానల్ కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు తెలిపారు.



## రేవంత్ అమెరికా పర్యటనపై

# రాజకీయ రచ్చ

- అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరణ
- ఓవర్సీస్ కాంగ్రెస్ కార్యక్రమాలే కారణమా?
- కేంద్రం తీరుపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం
- అధికారుల బృందాన్ని అమెరికాకు పంపే యోచన
- తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ మధ్య ముదురుతున్న వివాదం

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి చేపట్టిన 'తెలంగాణ రైజింగ్' విదేశీ పర్యటనలో అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంతో రాజకీయ దుమారం రేగింది. లండన్ పర్యటనకు అనుమతి ఇచ్చిన కేంద్ర విదేశాంగ శాఖ.. బోస్టన్, న్యూయార్క్‌లో ఎంఐటీ, హార్వర్డ్ వంటి ప్రముఖ విద్యాసంస్థలతో సమావేశాలున్న అమెరికా షెడ్యూల్‌కు ఆమోదం ఇవ్వలేదు. ఈ పరిణామంపై తెలంగాణ కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుండగా.. కేంద్ర నిర్ణయం రాజకీయంగా కొత్త చర్చకు దారితీసింది.

**హైదరాబాద్, ఆగస్టు 22, సిరి న్యూస్:**

**రాజకీయ కార్యక్రమాలే కారణమా?**

విదేశీ పర్యటనలకు అనుమతి ఇచ్చే సమయంలో ముఖ్యమంత్రి హోదాకు, పర్యటన ప్రధాన ఉద్దేశానికి అనుగుణంగా కార్యక్రమాలు ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలిస్తామని విదేశాంగ శాఖ పేర్కొంది. అమెరికా షెడ్యూల్‌లో ఓవర్సీస్ కాంగ్రెస్ వేదికలపై కార్యక్రమాలు, పార్టీ సమావేశాలు ఉండటమే అనుమతి నిరాకరణకు కారణమై ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికారిక పర్యటనలో పార్టీ కార్యక్రమాలకు చోటు కల్పించడంపై కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

మిగతా 2వ పేజీలో..

## కల్లు రూపారెడ్డి సేవలకు గుర్తింపు ఇవ్వాలి

- విద్యా రంగంలో ఆమె అందించిన సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక స్మారకం ఏర్పాటు చేయాలి
- బంధువులు, మిత్రుల డిమాండ్
- కొండమల్లెపల్లిలో ఘనంగా రూపారెడ్డి దశదిన కర్మ
- కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు
- చిత్రపటం వద్ద నివాళులర్పించిన ప్రముఖులు

2






గచ్చిబౌలిలో ఘనంగా ప్రారంభమైన

## అంతర్జాతీయ తైక్వాండో పోటీలు



- 15 దేశాల నుంచి పాల్గొన్న క్రీడాకారులు
- అలరించిన చిన్నారులు ఇష్టారెడ్డి, ఆరాధ్య సాంస్కృతిక నృత్య ప్రదర్శన
- చిన్నారులను ప్రత్యేకంగా అభినందించిన నిర్వాహకులు

2

విద్యుత్ సమస్యలేని తెలంగాణ కోసం

# ప్రభుత్వం కృషి చేస్తోంది

- నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో ప్రారంభమైన మూడు రోజుల 'పవర్ ఎగ్జిబిషన్-2026'

2






ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారం ఎక్కడిది?

- నిషేధిత జాబితా ఉప్పల్ బాధితులతో ఎమ్మెల్యే హరీష్ రావు

3



3

## సన్న వడ్లకు బోనస్‌లో కీలక మార్పులు

- ప్రభుత్వం నిర్దేశించిన 7 రకాలకే బోనస్

షార్ట్ టర్మ్ కోర్సుల నిర్వహణ

## అవకాశాలు పరిశీలిస్తాం

లండన్‌లోని ప్రతిష్టాత్మక ఇంపీరియల్ కాలేజీ



2



## భూ రీసర్వేను వేగవంతం చేయాలి

- పెండింగ్ దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి
- ప్రజలను ఇబ్బంది పెడితే సహించం
- రూ.230కే సిమెంట్ బ్యాగ్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృత పర్యటన

3



## కేంబ్రిడ్జ్‌తో తెలంగాణ భాగస్వామ్యానికి కసరత్తు

- హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలకు ఆహ్వానం
- సంయుక్త పరిశోధనలపై చర్చ
- స్టార్టప్‌లు, యువ పారిశ్రామికవేత్తలకు సహకారం
- ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా హైదరాబాద్
- లివర్‌పూల్‌తోనూ వ్యూహాత్మక భాగస్వామ్యం

3



## హెజో లేబొరేటరీస్ కెమికల్స్‌లో పేలుడు

- ఇద్దరు కార్మికుల మృతి
- క్షతగాత్రులు హైదరాబాద్‌కు తరలింపు

**యాదాద్రి భువనగిరి, సిరి న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. భూదాన్ పోచంపల్లి మండలం

మిగతా 2వ పేజీలో..




# గచ్చిబౌలిలో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ తైక్వాండో పోటీలు

**హైదరాబాద్, ఆగష్టు22 (సిరి న్యూస్):** అంతర్జాతీయ తైక్వాండో పోటీలు శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు జరగనున్న ఈ పోటీలకు హైదరాబాద్ ఆతిథ్య మిస్తోంది. ప్రపంచంలోని 15 దేశాల జట్లు పాల్గొంటున్న ఈ పోటీల్లో స్పీడ్ పంచింగ్, స్పీడ్ కిక్కింగ్, హై రేంజ్ వరల్డ్ రికార్డు, ఫ్రంట్ కిక్, జంపింగ్ త్రస్తు కిక్, ఇన్నర్ ఎడ్జ్ ఔటర్ ఎడ్జ్ కిక్ లకు సంబంధించి పోటీలు నిర్వహిస్తున్నారు. సమావేశం ప్రారంభించిన తైక్వాండో గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి మాట్లాడుతు అంతర్జాతీయ తైక్వాండో పోటీలు హైదరాబాద్ లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. చిన్ననాటినుండే పిల్లలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు తలిదండ్రులు కృషిచేయాలని అయన అక్కడికి వచ్చిన తలిదండ్రులను విజ్ఞప్తి చేశారు. ప్రతి మనిషి శారీరిక దారుఢ్యం కోసం కృషి చేయాల్సిన పరిస్థితి నెలకొన్న తరుణంలో క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ఇటీవలే వరల్డ్ రికార్డు కోసం ఇక్కడే విద్యార్థులు కార్యక్రమం నిర్వహించామని అయన గుర్తు చేసారు. భారత దేశం నుండి ఎక్కువ మంది క్రీడాకారులను అంతర్జాతీయ వేదికలో నిలబడేలా చేయడమే తమ ఉద్దేశమని అయన అన్నారు. ఇప్పటి యువతకు ప్రోత్సహం కల్పించేలా పలువురు మాస్టర్లు కృషిచేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇప్పటికే 32 పర్యాయాలు అంత




ర్జాతీయ స్థాయిలో రికార్డులు హైదరాబాద్ క్రీడాకారులు సాధించారని అందుకు తాను సారథ్యం వహించినందుకు గర్వ పడుతున్నానని అయన పేర్కొన్నారు.ఈ సందర్బంగా పలువురు క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ గజేందర్ కుమార్ తో పాటు దేశ విదేశాల మాస్టర్ లు పాల్గొన్నారు.

**అలరించిన నృత్య ప్రదర్శన**

అంతర్జాతీయ థైక్వాండో పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన సభికులను ఆకట్టుకుంది. చిన్నారులు గడీల ఇష్థారెడ్డి, ఆరాధ్యలు చేసిన నృత్య ప్రదర్శన అటు నిర్వాకులను, ఇటు సభికులను ఆకట్టుకుంది. ఈ సందర్బంగా ఆ చిన్నారులను నిర్వాకులు ప్రత్యేకంగా అభినందించారు.

# హేజో లేబొరేటరీస్ కెమికల్స్‌లో పేలుడు

**మొదటిపేజీ తరువాయి**

దోతిగూడెం శివారులోని హేజో లేబొరేటరీస్ కెమికల్ కంపెనీలో రియాక్టర్ భారీ శబ్దంతో పేలింది. శుక్రవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా మరో పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. కంపెనీలోని సిబ్లాక్‌లో నైట్ షిఫ్ట్‌లో 18 మంది కార్మికులు విధులలో ఉన్నారు. రియాక్టర్ వద్ద పనులు జరుగుతుండగా ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. క్షణాల్లో మంటలు వ్యాపించడంతో కార్మికులు భయంతో పరుగులు తీశారు. పేలుడు ధాటికి పెద్దవూర మండలానికి చెందిన చిన్న నాగిరెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన నాగన్నబోయిన నరేష్‌కుమార్ మృతిచెందారు. రియాక్టర్ సమీపంలో పనిచేస్తున్న మరో పదిమంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. రియాక్టర్ పేలిన శబ్దం భారీగా వినిపించడంతో పరిసర గ్రామాల ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఏం జరిగిందో తెలియక కొందరు ఇళ్ల నుంచి బయటకు వచ్చి రోడ్లపైకి పరుగులు తీశారు. ప్రమాదం గురించి తెలుసుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో కంపెనీ వద్దకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే చౌటుప్పల్ రూరల్ సీఐ సతీష్‌రెడ్డి, ఎస్సై జగన్ పోలీసు సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకున్నారు. చౌటుప్పల్, హయత్‌నగర్ నుంచి ఫైర్ ఇంజిన్లు వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. హెజో లేబొరేటరీస్‌లో వరుసగా ప్రమాదాలు చోటుచేసుకోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత జూలై 16న రసాయన వాయువులు పీల్చడంతో అనంతపురం జిల్లా సింగనమల మండలం ఉలికల్లు గ్రామానికి చెందిన ఆలుమూరు కృష్ణారెడ్డి (42) అనే కార్మికుడు మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. ఆ ఘటన జరిగి నెల రోజులు కూడా పూర్తికాకముందే తాజాగా రియాక్టర్ పేలడంతో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదం తర్వాత కంపెనీ పరిసరాల్లో దుర్వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. కంపెనీ ఆవరణలో మురుగునీరు చేరి ఉండటంతో పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వ్యాపిస్తోందని ఆరోపిస్తున్నారు. ఈ దుర్వాసన కారణంగా కొందరికి తలతిరగడం, వాంతులు వంటి ఇబ్బందులు ఎదురైనట్లు చెబుతున్నారు. కంపెనీలో వరుస ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పర్యవేక్షణ చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రియాక్టర్ పేలుడు, గతంలో కార్మికుడి మృతి ఘటనల నేపథ్యంలో కంపెనీలో భద్రతా ప్రమాణాలను అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించాలని కోరుతున్నారు.



# ఓటాయి సర్పంచ్ మృతి

- **అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి సీతక్క**

**కొత్తగూడ, ఆగస్టు 22, సిరి న్యూస్ :**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయి గ్రామ సర్పంచ్ గట్టి రాములు శుక్రవారం అర్ధరాత్రి గుండెపోటుతో మరణించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆయన నివాసంలో సర్పంచ్ రాములు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి అంత్యక్రియల్లో పాల్గొని సర్పంచ్ రాములు పాడె మోశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిత్యం ప్రజా సేవలో ముందుండి గ్రామ అభివృద్ధి కోసం కష్టపడే వ్యక్తి ఈ రోజు లేకపోవడం చాలా బాధాకరమని మంత్రి సీతక్క అన్నారు. మంత్రి సీతక్కతోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు సీనియర్ నాయకులు ఉన్నారు.

# రేవంత్ అమెరికా పర్యటనపై రాజకీయ రచ్చ

**మొదటిపేజీ తరువాయి**

కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు

కేంద్ర నిర్ణయాన్ని తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా తప్పుబడుతున్నారు. పెట్టుబడులు, అంతర్జాతీయ విద్యాసంస్థలను తెలంగాణకు తీసుకురావాలన్న ప్రయత్నాలను కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపిస్తున్నారు. గతంలో ఇతర విపక్ష రాష్ట్రాల ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలకు అనుమతుల విషయంలోనూ ఇలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని గుర్తుచేస్తున్నారు.

**అమెరికా కార్యక్రమాలు కొనసాగింపు**

అమెరికా పర్యటనకు సీఎం వెళ్లకపోయినా.. ముందుగా ఖరారైన విద్యా, పరిశోధన సంబంధిత కార్యక్రమాలను అధికారులు కొనసాగించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అమెరికాలోని విశ్వవిద్యాలయాలతో ప్రతిపాదిత అవగాహన ఒప్పందాలు, భాగస్వామ్యాలపై చర్చలు కొనసాగించాలని సూచించారు. దీంతో పర్యటన రద్దయినా తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు సంబంధించిన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం కొనసాగనుంది.

**కాంగ్రెస్‌లోనూ అంతర్గత రాజకీయాలు**

రేవంత్‌రెడ్డి పర్యటన మధ్యలోనే హైదరాబాద్‌కు తిరిగి రావడం వెనుక రాష్ట్ర కాంగ్రెస్‌లోని అంతర్గత పరిణామాలు కూడా కారణమై ఉండొచ్చనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఎమ్మెల్యేల మధ్య విభేదాలు, మంత్రి కొండా సురేఖకు సంబంధించిన వివాదాలు, పార్టీలోని అసమ్మతి వర్గాల వ్యవహారాల నేపథ్యంలో సీఎం తిరిగి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేదు.

**బీజేపీ, కాంగ్రెస్ మధ్య కొత్త పోరు**

అమెరికా పర్యటన రద్దు వ్యవహారం తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్య రాజకీయ విమర్శల



కు మరింత ఊతమిచ్చే అవకాశం కనిపిస్తోంది. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అడ్డంకులు సృష్టిస్తోందనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతుండగా.. విదేశీ పర్యటనల నిబంధనలు, అధికారిక కార్యక్రమాల్లో పార్టీ వ్యవహారాలకు చోటు కల్పించడంపై బీజేపీ ఎదురుదాడికి దిగే అవకాశం ఉంది. దీంతో ఈ వ్యవహారం రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో మరింత వేడి పెంచే సూచనలు కనిపిస్తున్నాయి.

# విద్యుత్ సమస్యలేని తెలంగాణ కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది

**హైదరాబాద్, ఆగస్టు 22, 2026 (సిరి న్యూస్):** తెలంగాణలో ప్రజలకు ఎటువంటి విద్యుత్ సమస్యలు లేకుండా నాణ్యమైన సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా వేదికగా టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక 'పవర్ ఎగ్జిబిషన్2026'ను ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగాల అభివృద్ధికి నిరంతర విద్యుత్ సరఫరా ఎంతో కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 18 వేల మెగావాట్లకు పైగా పెరిగినప్పటికీ, ముందస్తు ప్రణాళికలు మరియు బలమైన ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థల కారణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్‌ను అందిస్తున్నామని వెల్లడించారు. 1912 టోల్ ఫ్రీ సేవలు, పవర్ అంబులెన్స్ వ్యవస్థ, డిజిటల్ సేవల ద్వారా వినియోగదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. భవిష్యత్తు అవసరాల కోసం థర్మల్, సోలార్, హైడల్, పంప్డ్ స్టోరేజ్ మరియు



బ్యాటరీ స్టోరేజ్ రంగాల్లో భారీ ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ట్రాన్స్‌కో సీఎండీ డి. కృష్ణ భాస్కర్, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, అలాగే సంస్థ డైరెక్టర్లు వి. శివాజీ, ఎన్. నర్సింహులు, చక్రపాణి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి బాహ్య సంస్థల సహకారం లేకుండా పూర్తిగా అధికారులే ఈ ప్రదర్శనకు రూపకల్పన చేయడం విశేషం. ఆగస్టు 22, 23, 24 తేదీల పాటు మూడు రోజుల పాటు జరిగే ఈ ఎగ్జిబిషన్‌ను ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**పవర్ ఎగ్జిబిషన్ విశేషాలు..**

- ప్రజలకు, విద్యార్థులకు, యువ ఇంజనీర్లకు విద్యుత్ రంగంలోని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా ప్రమాణాలు, సంస్థ సాధించిన విజయాలపై అవగాహన కల్పించడం.
- 132 కేవీ సబ్‌స్టేషన్ మోడళ్లు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్మాణం, సోలార్ విద్యుత్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, ఈవీ చార్జింగ్ సాంకేతికతలు, వర్కింగ్ మోడల్స్ మరియు ఇంటరాక్టివ్ డిస్ప్లేలు.
- ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆధునిక లేజర్ షోలు, సేఫ్టీ డెమోన్స్ట్రేషన్లు, ప్రత్యేక కన్స్యూమర్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేశారు.



# షార్ట్ టర్మ్ కోర్సుల నిర్వహణ అవకాశాలు పరిశీలిస్తాం

**హైదరాబాద్, ఆగస్టు 22, సిరి న్యూస్ :** లండన్‌లోని ప్రతిష్ఠాత్మక ఇంపీరియల్ కాలేజీని రాష్ట్ర ప్రభుత్వ సీఎం సలహాదారు, ఎక్స్‌అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సందర్శించారు. ఇంపీరియల్ కాలేజీ అధ్యక్షుడి చీఫ్ ఆఫ్ స్టాఫ్, స్ట్రాటజిక్ ఎంగేజ్‌మెంట్ విభాగం వైస్ ప్రెసిడెంట్ అమాండా వోల్తుయిజెన్, దక్షిణాసియా, ఆస్ట్రలేషియా ప్రాంతాల సీనియర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ మేనేజర్ రొసాన్నా గిల్లెస్పీతో ఆయన సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విశిష్టతను, విద్యా రంగంలో ఉన్న అవకాశాలను వారికి రామకృష్ణారావు వివరించారు. తెలంగాణతో కలిసి పని చేసేందుకు ఉన్న సహకార అవకాశాలపై కూడా చర్చించారు. తెలంగాణ, హైదరాబాద్‌లో షార్ట్ టర్మ్ కోర్సులు, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తామని అమాండా తెలిపారు. పరిశోధన రంగంలో భాగస్వామ్యం, విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలపై కూడా తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి ఉందని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబరు 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఇంపీరియల్ కాలేజీ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మెడిసిన్ (స్టెమ్ఎస్టీఈఎం), బిజినెస్ విద్యా రంగాల్లో ఇంపీరియల్ కాలేజీ ప్రపంచంలోనే ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఇలాంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థతో తెలంగాణ భాగస్వామ్య అవకాశాలపై చర్చలు జరగడం రాష్ట్రాన్ని అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలకు మరింత ఊతమివ్వనుంది.

# బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ పోస్టర్ ఆవిష్కరణ

- **సెప్టెంబర్ 15లోపు ఎంట్రీలు పంపాలి**

**హైదరాబాద్, ఆగస్టు 22, సిరి న్యూస్ :**

బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'యంగ్ ఫిల్మ్ మేకర్ ఛాలెంజ్ 2026 సీజన్ 2□ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఎఫ్‌డీసీ ఎండీ జి.ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, ఎఫ్‌డీసీ ఈడీ కిషోర్ బాబులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిం, పాటల పోటీలు ఉంటాయన్నారు. ఈసారి కొత్తగా జానపద గీతాలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ఇన్‌ఫ్లుయెన్సర్ల వీడియోస్, వ్యాసాలు(ఆర్టికల్స్)కు చోటు కల్పించారు. ఈ పోటీని యువ ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్ కొండా మాట్లాడుతూ ఈ పోటీలు యువతకు భవిష్యత్తులో సినీ రంగంలో అవకాశాలను సృష్టిస్తాయని, సృజనాత్మక కంటెంట్‌కు వేదికగా నిలుస్తాయని తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, పండగలు, ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు విస్తృతస్థాయిలో ప్రాచుర్యం పొందేందుకు దోహదం చేస్తాయన్నారు. లఘు చిత్రాల నిడివి 3 నిమిషాలు, పాటల రన్‌టైమ్ 5 నిమిషాలకు మించకూడదు. ఆయా వీడియోలు 4కే రిజల్యూషన్ కలిగి ఉండాలి. ఆసక్తి కలిగిన వారు వాటిని సెప్టెంబర్ 15లోపు youngfilmmakerschallenge@gmail.



com మెయిల్‌కు గానీ, 8125834009 వాట్సాప్ నంబరుకు గానీ పంపాలి. అనంతరం నిపుణులతో కూడిన జ్యూరీ విజేతలను ప్రకటిస్తుంది. ఈ పోటీలలో ప్రథమ బహుమతి రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.2 లక్షలు, తృతీయ బహుమతి రూ.లక్ష. మరో ఐదుగురికి కన్సోలేషన్ బహుమతిగా రూ.20 వేల చొప్పున అందించనున్నారు. ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ప్రదానం చేస్తారు.





# కల్లు రూపారెడ్డి సేవలకు గుర్తింపు ఇవ్వాలి

**హైదరాబాద్, ఆగస్టు 22 (సిరి న్యూస్):**

కొండమల్లెపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కల్లు రూపారెడ్డి సేవలకు సముచిత గుర్తింపు ఇవ్వాలని పలువురు బంధువులు, మిత్రులు డిమాండ్ చేశారు. శనివారం తుర్కయంజాల్‌లో నిర్వహించిన కల్లు రూపారెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన ఆమె సన్నిహితులు, కుటుంబ సభ్యులు ఆమె చిత్రపటం వద్ద పూలు చల్లి బాధాతప్త హృదయంతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. గత 28 సంవత్సరాలుగా విద్యాసంస్థను స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు రూపారెడ్డి నిస్వార్థ సేవలు అందించారని గుర్తుచేశారు. రూపారెడ్డి, రాణి ఇద్దరూ కలిసి విద్యార్థులకు ఎప్పుడూ మెరుగైన విద్యను అందించేందుకు ఎంతగానో కృషి చేశారని తెలిపారు. మరో సంవత్సరంలో విద్యాసంస్థల బాధ్యతల నుంచి పూర్తిగా తప్పుకోవాలని ఆమె భావించినప్పటికీ, విధి ఆమెను అంతలోనే కీడు తలపెట్టిందని కన్నీరుమున్నీరయ్యారు. సమాజానికి ఆమె అందించిన విద్యాసేవలకు గుర్తుగా కొండమల్లెపల్లిలో ఆమె పేరుతో తగిన జ్ఞాపిక లేదా ఏదైనా సేవా కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఈ సంతాప కార్యక్రమం సందర్భంగా రూపారెడ్డి భర్త రాజేందర్ రెడ్డిని, వారి కుమారులను అక్కడికి విచ్చేసిన బంధువులు, శ్రేయోభిలాసులు ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# భూ రీసర్వేను వేగవంతం చేయాలి

**నిజామాబాద్, ఆగస్టు 22 , సిరి న్యూస్:**

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వేను వేగవంతం చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏడాదిన్నర లోపు వ్యవసాయ భూములతోపాటు ఆబాదీ ఆస్తుల రీసర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. శనివారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నాగారంలోని నిర్మితి కేంద్రంలో ఇందిరమ్మ హౌసింగ్ టవర్స్ కోసం స్థలాన్ని పరిశీలించారు. అలాగే పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. తర్వాత డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు అందజేశారు. అనంతరం కలెక్టరేట్‌లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజలను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తే ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. పదేపదే సూచించినా పనితీరులో మార్పు రాని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా అర్జీల పరిష్కారంలో జాప్యం చేస్తున్న తహసీల్దార్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం రీ సర్వే చేపడుతోందని తెలిపారు. ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతోపాటు ఆబాది ఆస్తుల రీ సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే కొనసాగుతోందన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమన్నారు. కుల, మత, రాజకీయాలకతీతంగా, పట్టణం, గ్రామం, గూడెం, తండా అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు. పట్టణాలు, నగరాల్లో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదల కోసం హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని ప్రముఖ పట్టణాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే నిజామాబాద్‌లో ప్రయోగాత్మకంగా టవర్స్ నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిర్మాణ వ్యయం తగ్గించేందుకు సిమెంట్ బ్యాగ్‌ను కేవలం రూ.230కే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 43వ డివిజన్‌లోని పాముల బస్తీలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి బిల్లులు సకాలంలో అందుతున్నాయా, నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తమ సొంతింటి కలను సాకారం చేసిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారుల సంతోషంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొంటూ గృహ ప్రవేశం చేసుకున్న కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వస్త్రాలను బహూకరించారు. చివరి దశలో ఉన్న ఇళ్లను కూడా పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం ఐడీఓసీని ఆనుకుని నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంత్రి పరిశీలించారు. పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిధుల కొరత లేదని, పనులు పూర్తయిన 24 గంటల్లోనే బిల్లులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ భవన సముదాయాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి హౌసింగ్ శాఖకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, పారిశుధ్య పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 400 మంది లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి చేతుల మీదుగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు. మరో వారం, పది రోజుల్లో మరో 300 మంది లబ్ధిదారులకు ఇళ్లు అందిస్తామని మంత్రి వెల్లడించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు పూర్తి పారదర్శకంగా, అర్హత ప్రాతిపదికన జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు, హైదరాబాద్‌లో మరో లక్ష ఇళ్లను కలుపుకుని ఇప్పటివరకు మొత్తం 8 లక్షల ఇళ్లకు మంజూరు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం అయ్యే వరకు విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే బాధ్యతను ప్రజా ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ భూపతి రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, హౌసింగ్ శాఖ ఎండీ గౌతమ్, కలెక్టర్ భవేష్ మిశ్రా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, 'నుడా' చైర్మన్ కేశ వేణు తదితరులు పాల్గొన్నారు.

**నిజామాబాద్‌లోనూ ఇందిరమ్మ టవర్స్**

రాష్ట్రంలోని నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. హైదరాబాద్‌తో కలిపి రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, త్వరలో మరో రెండు విడతల్లో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రెవెన్యూ, హౌసింగ్, సర్వే, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పి. సుదర్శన్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు మహేష్‌కుమార్ గౌడ్ కలిసి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు, నిజామాబాద్ ప్రజల కోరికకు అనుగుణంగా హైదరాబాద్ తరహాలో నిజామాబాద్‌లోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని మంత్రి ప్రకటించారు. ఇందుకోసం రెండు నుంచి మూడు ఎకరాల స్థలాన్ని గుర్తించి 1015 రోజుల్లో నోటిఫికేషన్ జారీ చేస్తామని తెలిపారు. నిజామాబాద్‌తోపాటు సమీప ప్రాంతాల్లోని అర్హులైన పేదలను గుర్తించి విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తామని చెప్పారు. నిపుణులు, రైతుల సూచనల మేరకు తొలుత పది జిల్లాల్లోని 70 గ్రామాల్లో సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. అదేవిధంగా నక్షాలు లేని 413 గ్రామాల్లోనూ సర్వే నిర్వహించామని, ప్రస్తుతం ప్రతి జిల్లాలో 70 గ్రామాల చొప్పున సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. సర్వే సందర్భంగా ప్రజల అభిప్రాయాలను కూడా సేకరిస్తున్నామని, వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, కమీషన్లు తీసుకునేవారు, దందాలు చేసేవారు, విషపూరిత ఆలోచనలతో వ్యవహరించేవారికి తాము ఎలాంటి సమాధానం ఇవ్వబోమని పొంగులేటి స్పష్టం చేశారు.

# ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారం ఎక్కడిది?

**హైదరాబాద్, ఆగస్ట్ 22, సిరి న్యూస్ :**

నిషేధిత జాబితా పేరుతో ప్రజల భూములను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ప్రశ్నించారు. ఇది 30శాతం కమీషన్ సర్కార్ అని ప్రజలే అంటున్నారని తెలిపారు. హైదరాబాద్ బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాదిమంది 22ఎ బాధితులు వచ్చి తమ ఆవేదన చెబుతుంటే గుండె కలిచివేసిందన్నారు. సర్వే నంబర్ 215, 215 పార్ట్‌లలో 30 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా సుమారు 1,500 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లను రాత్రికి రాత్రే కాంగ్రెస్ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద 22ఎ నిషేధిత జాబితాలో చేర్చడం అత్యంత దుర్మార్గమని హరీష్ రావు మండిపడ్డారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఇల్లు అమ్ముకుందామని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే ఆస్తి ప్రొహిబిషన్‌లో ఉందన్న విషయం తెలియడంతో కాలనీ వాసులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లను అడ్డుపెట్టుకుని ప్రజలపై ఒత్తిడి తెచ్చి 30 శాతం కమీషన్లు దండుకునేందుకే ఇలాంటి కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా కోడై కూస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలకు ఇప్పుడు 22A బూచి చూపిస్తూ బినామీలతో సెటిల్మెంట్లు చేసుకునే దందాకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. దీనికి సమాధానం ఏంటని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బోడుప్పల్ కాలనీ వాసులు సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బాధితులందరూ అధైర్యపడవద్దు.. ఈ వసూళ్ల సర్కార్ మెడలు వంచైనా సరే ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్‌ఎస్ పార్టీ తీసుకుంటుందని హరీష్ రావు స్పష్టం చేశారు. తక్షణమే ఆయా కాలనీలను 22A నిషేధిత జాబితా నుంచి తొలగించి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సేతుబంధన్, ఆర్వోబీ పనుల్లో వేగం పెంచాలి

- **నంది పహాడ్ బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభం కావాలి**
- **సెక్రటేరియట్ సోలార్ పార్కింగ్‌ను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి**
- **ఆర్ అండ్ బి సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 22, సిరి న్యూస్ :**

రాష్ట్రవ్యాప్తంగా సీఆర్‌ఐఎఫ్ ద్వారా నిర్మిస్తున్న రోడ్లు, సేతుబంధన్ పథకం బ్రిడ్జిలు, పురోగతిలో ఉన్న పలు ఆర్వోబీ పనుల్లో వేగం పెంచాలని, సెక్రటేరియట్ సోలార్ పార్కింగ్‌ను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని రోడ్లు, భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆర్ అండ్ బి ఇంజనీర్లను ఆదేశించారు. సెక్రటేరియట్‌లో రోడ్లు భవనాలు శాఖపై శనివారం సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. రూ.26.81 కోట్ల అంచనా వ్యయంతో సెక్రటేరియట్‌లో ఏర్పాటు చేస్తున్న షెడెడ్ పార్కింగ్ (సోలార్ కార్ పార్కింగ్) పనుల పురోగతిపై మంత్రి ప్రత్యేకంగా ఆరా తీశారు. సెక్రటేరియట్‌కు ఉత్తర భాగంలో చేపట్టిన పనుల పురోగతిని మంత్రికి ఇంజినీర్లు వివరించారు. గత సమీక్షలో తీసుకున్న నిర్ణయం మేరకు సచివాలయ భవనం మూడు వైపులా (ఉత్తరం, పడమర, దక్షిణం) ఎలివేషన్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా బిల్డింగ్ స్ట్రక్చర్ వరకే సోలార్ పార్కింగ్ ఉండేలా చూడాలని మంత్రి ఆదేశించారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం సచివాలయ ఉత్తర భాగంలో రెండు వరుసల్లో, దక్షిణ భాగంలో మూడు వరుసల్లో, పడమర భాగంలో ఒక్క వరుసలో సోలార్ ప్యానెల్స్‌తో కూడిన కార్ పార్కింగ్ డిజైన్లు ఉండేలా చూడాలన్నారు. సంబంధిత డిజైన్లు అధికారులు మంత్రికి చూపారు. సోలార్ కార్ పార్కింగ్ అందుబాటులోకి వస్తే సెక్రటేరియట్‌పై 90వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, నెలవారీ విద్యుత్ బిల్లులో 16% ఆదా అవుతుందని మంత్రి పేర్కొన్నారు. సీఆర్‌ఐఎఫ్ రోడ్లు, సేతుబంధన్, ఆర్వోబీ పనుల్లో వేగం పెంచాలని, ఉమ్మడి జిల్లాలో నియోజకవర్గాల వారీగా జరుగుతున్న వర్క్ ప్రోగ్రెస్ ఇంకా మెరుగవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఇప్పటివరకు 3,918 కి.మీ రోడ్లు, రూ.5159 కోట్లతో 316 పనులు మంజూరు చేశామని, అందులో కొన్ని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, చాలావరకు పనులు చివరి దశలో ఉన్నాయని చెప్పారు. 202526కు సంబంధించి రూ.868 కోట్లతో చేపట్టిన 422.36 కి.మీ రోడ్ల పనుల పురోగతి సంతృప్తికరంగా ఉన్నదని అధికారులను మంత్రి ప్రశంసించారు. పలు హై లెవెల్ బ్రిడ్జిలు, రైల్వే ఓవర్ బ్రిడ్జిల పనులు నిర్ణీత సమయానికి పూర్తవ్వాలని సూచించారు. సేతుబంధన్ పథకం ద్వారా రూ.76 కోట్లతో చేపట్టిన నార్కట్‌పల్లి బ్రిడ్జి పనుల పురోగతిపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు. మిర్యాలగూడ, నందిపహాడ్ బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించాలని, దానికి సంబంధించిన సాంకేతిక అంశాలు తక్షణం పూర్తి చేయాలని, స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సి.ఈ వనజను ఆదేశించారు. కరీంనగర్, మెదక్, నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, వికారాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, మహబూబాబాద్, రంగారెడ్డి పనుల పురోగతిపై అధికారులు మంత్రికి వివరించారు. అధికారులు ఇంకా కష్టపడి పనిచేయాలని, మెరుగైన రోడ్లు నిర్మించాలనే ప్రభుత్వ లక్ష్యంలో అత్యంత కీలకంగా వ్యవహరించాలని మంత్రి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. సమీక్షలో ఈఎన్సీ(అడ్మిన్) లింగారెడ్డి, సీఈలు వసంత్ నాయక్, పాల్గొన్నారు.

# కేంబ్రిడ్జ్‌తో తెలంగాణ భాగస్వామ్యానికి కసరత్తు

**లండన్, ఆగస్టు 22, సిరి న్యూస్:**

హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్య, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జ్ విద్యావేత్తలతో సమావేశమై రాష్ట్రంలో విద్య, పరిశోధన రంగాల్లో సహకార అవకాశాలపై చర్చించింది. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సంయుక్త పరిశోధనలు, స్టార్టప్‌లకు సహకారం అందించే అంశాలపై కార్యాచరణ రూపొందించాలని ఇరు వర్గాలు నిర్ణయించాయి.



**పరిశోధన, విద్యపై దృష్టి**

సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు, ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్ పాల్గొన్నారు. ప్రపంచస్థాయి విద్యా సంస్థలకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను కేంబ్రిడ్జ్ ప్రతినిధులకు వివరించారు. కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్ ప్రొఫెసర్లు జైదీప్ ప్రభు, వెంకట సిరీష్ గండికోట తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి చూపారు.

**స్టార్టప్‌లకు చేయూత**

హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు చేపట్టడం, సంయుక్త పరిశోధనలు నిర్వహించడం, యువ పారిశ్రామికవేత్తలకు ఇంక్యుబేషన్ సదుపాయాలు కల్పించడం, స్టార్టప్‌ల అభివృద్ధికి సహకరించడం వంటి అంశాలపై భాగస్వామ్యానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. కేంబ్రిడ్జ్‌తో భాగస్వామ్యం తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు మరింత బలం చేకూర్చనుంది.

**లివర్‌పూల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం**

మరోవైపు లండన్‌లో రేవంత్‌రెడ్డిని లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ ప్రతినిధులు సుసాన్ ఫిన్నెగాన్, నూలా గల్లాఘర్‌తో పాటు లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధులు కలిశారు. లైఫ్ సైన్సెస్, సాంకేతికత, క్రీడలు, సృజనాత్మక ఆర్థిక రంగాల్లో తెలంగాణతో భాగస్వామ్యానికి లివర్‌పూల్ ఆసక్తి వ్యక్తం చేసింది. భాగస్వామ్యాన్ని ఖరారు చేసేందుకు లివర్‌పూల్ ప్రతినిధి బృందం అక్టోబర్‌లో హైదరాబాద్‌ను సందర్శించనుంది.

# సన్న వడ్లకు బోనస్‌లో కీలక మార్పులు

**హైదరాబాద్, ఆగస్ట్ 22, సిరి న్యూస్:**

ప్రభుత్వం సన్న వడ్లకు సంబంధించి క్వింటాకు రూ.500ల బోనస్ పథకంలో కీలక మార్పులు తీసుకొచ్చింది. అక్రమాలను అరికట్టి నిజమైన లబ్ధిదారులకు మేలు చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. కొత్తగా విధించిన నిబంధనలు క్షేత్రస్థాయిలో రైతులకు తీవ్ర అయోమయాన్ని, ఆందోళనను కలిగిస్తున్నాయి. ఈ బోనస్ సొమ్ము అందాలంటే ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్దేశించిన ఏడు రకాల సన్న వరి విత్తనాలను మాత్రమే సాగు చేసి ఉండాలి. అందులో ఆర్‌ఎస్‌ఆర్ 15048 (తెలంగాణ సోనా), కేఎన్‌ఎం 1638 (కూనారం వరి2), జైశ్రీరామ్, కేఎన్‌ఎం 7715, బీపీటీ 5204 (సాంబమసూరు), హెచ్‌ఎంటీ సోనా, డబ్ల్యూజీఎల్44 (సిద్ధి) రకాలు ఉన్నాయి. రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణాలకు వెళ్లి ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, కొనుగోలు బిల్లు సమర్పించి సెప్టెంబర్ 10లోగా తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులు ఆదేశించారు. నెల రోజుల కిందటే విత్తనాలు కొనుగోలు చేసినందున ఇప్పుడు పాత బిల్లులు దొరకక, దుకాణాల చుట్టూ తిరగలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలాచోట్ల వ్యాపారుల వద్ద రికార్డులు లేకపోవడంతో వాగ్వాదాలు జరుగుతున్నాయి. మరోవైపు మార్కెట్లో లభించే ఇతర రకాల సన్న వరిని సాగు చేసిన రైతులు తమకు బోనస్ వర్తించకపోవడంపై నిరాశ వ్యక్తం చేస్తున్నారు. సొంతంగా విత్తనాలు ఉత్పత్తి చేసుకుని సాగు చేసిన రైతులు కూడా ఏ దుకాణంలో నమోదు చేసుకోవాలో తెలియక గందరగోళానికి గురయ్యారు. దీనిపై స్పందించిన జిల్లా వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి స్పష్టతనిచ్చారు. సొంత విత్తనాలు వాడిన రైతులు దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, స్థానిక వ్యవసాయ అధికారులకు సొంత డిక్లరేషన్ రాసి ఇస్తే సరిపోతుందని, సెప్టెంబర్ 10 లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలోనే దాదాపు 2.51 లక్షల ఎకరాల్లో సన్న రకాలు సాగవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిబంధనలను మరింత సులభతరం చేయాలని రైతాంగం కోరుతోంది.



# రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం మోకాలడ్డు

- **సీఎం అమెరికా పర్యటనను తిరస్కరించడం నిరంకుశత్వమే**
- **మంత్రి పొన్న ప్రభాక్ విమర్శలు**

**సిద్దిపేట, ఆగస్ట్ 22, సిరి న్యూస్ :**

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందంటూ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్తే అనుమతి నిరాకరించడం కేంద్రం నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సందర్భంగా కేంద్రం తీరుపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. దీనిపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పల్లె పల్లెకు పొన్నం అన్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో మంత్రి పొన్నం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెబుతున్న 'వికసిత్ భారత్2047' లక్ష్యం నెరవేరాలంటే ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణకు న్యాయంగా రావాల్సిన ఆర్థిక సహకారం, నిధుల విషయంలో కేంద్రం సానుకూలంగా వ్యవహరించాలన్నారు. ఎన్డీయే ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం రాష్ట్ర బీజేపీ నాయకులు ఎందుకు గళమెత్తడం లేదని మంత్రి ప్రశ్నించారు. కేంద్రం పక్క రాష్ట్రాలకు నిధులు ఇస్తున్నప్పుడు తెలంగాణకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని వారిని సూటిగా ప్రశ్నించారు. రాజకీయాలకతీతంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కేంద్రం కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం 'పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మంత్రి పొన్నం వెల్లడించారు.

# ఆర్‌ఎఫ్‌సీఎల్ షట్‌డౌన్‌తో యూరియా కొరత

- **తక్షణం జోక్యం చేసుకోవాలన్న మంత్రి తుమ్మల**

**హైదరాబాద్,ఆగస్ట్ 22 , సిరి న్యూస్:**

రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సీఎల్) షట్‌డౌన్‌పై తక్షణమే జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు. దీని వల్ల సుమారు పది రోజులపాటు యూరియా ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో యూరియా డిమాండ్ అధికంగా ఉన్న వేళ ఈ షట్‌డౌన్ ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాకు మంత్రి తుమ్మల లేఖ రాశారు. గత ఖరీఫ్ సీజన్‌లో112 రోజుల పాటు ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో యూరియా ఉత్పత్తి నిలిపివేశారని గుర్తు చేశారు. ఈ సంస్థ తరచూ షట్‌డౌన్ కారణంగా రాష్ట్రంలో యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్‌ఎఫ్‌ఎస్ ద్వారా రైతులకు యూరియా అందించడంలో ఆర్‌ఎఫ్‌సీఎల్ కీలకమని ఆ లేఖలో స్పష్టం చేశారు. ప్రస్తుతం షట్‌డౌన్‌ను త్వరగా ముగించి యూరియా ఉత్పత్తిని పునరుద్ధరించాలని కేంద్రాన్ని ఆయన కోరారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ లోటును ఇతర దేశీయ ప్లాంట్లు, దిగుమతుల ద్వారా భర్తీ చేయాలని కేంద్రానికి విన్నవించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ముందస్తుగా తగినంత యూరియా నిల్వలు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు. శనివారం (నేటినుంచి)నుంచి ఎరువుల కర్మాగారాన్ని షట్‌డౌన్ చేసిన సంగతి తెలిసిందే.



## అంత్యక్రియలకు వి.వి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**జిన్నారం ఆగష్టు 22 సిరి న్యూస్**



బొల్లారం డివిజన్ పరిధిలోని మోడల్ కాలనీలో నివసించే సత్తి అనారోగ్యంతో మృతి చెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న యువజన నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వి.వి.ఆర్ ఫౌండేషన్ తరఫున అంత్యక్రియల నిమిత్తం అయిదు వేల రూపాయిల, ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న భాధిత కుటుంబానికి అండగా నిలిచినందుకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, దిగంబర్, సూర్యనారాయణ, కాలనీవాసులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నీటి విడుదల చేసి రైతులను ఆదుకోవాలి :నూకల వెంకటరెడ్డి

**నిడమనూరు, ఆగస్ట్22, సిరి న్యూస్:**



నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటి మట్టం 530 పైనే వుండడం, పైన వున్న డామ్ లలో కూడా పూర్తిస్థాయిలో నీరు వున్నందున వెంటనే ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి నల్లగొండ జిల్లా ప్రజల తాగునీటి కోసం మరియు భూగర్భ జలాలు అడుగంటి ఇబ్బంది పడుతున్న రైతులను ఆదుకోవాలని నిడమానూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నూకల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకే చెందిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ తీసుకొని నీటి విడుదల చేసి ఈపాటికే బోర్ల కింద నాట్లు వేసిన రైతులను మరియు గ్రామాలలో తాగునీటి అవసరాల కోసం చెరువులు కుంటలు నింపి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలను ఆదుకోవాలని, అందు కోసం పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి, శాసన సభ్యులు జై వీర్ రెడ్డి , ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించే విధంగా వత్తిడి తేవాలని కోరారు. తెలంగాణా రైతులకు అన్యాయం జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రభుత్వం ఇన్ డైరెక్ట్ గా మేలుచేస్తుంది అనే అపోహలను తొలగించి నల్లగొండ జిల్లా రైతులను ఆదుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## మైత్రి గ్రౌండ్ లో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం



**పటాన్ చెరు, ఆగస్టు 22, (సిరి న్యూస్)**

ప్రజల్లో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించేందుకు పటాన్ చెరు పోలీసుల ఆధ్వర్యంలో శనివారం పటాన్ చెరు మైత్రి గ్రౌండ్ లో సాయంత్రం వాకర్స్‌కు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పటాన్ చెరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవీందర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో సైబర్ మోసాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తెలియని లేదా అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయకూడదని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ టీ పీ డెబిట్ కార్డు పిన్ నెంబర్, పాస్ వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఇతర రహస్య సమాచారాన్ని ఎవరికీ తెలియ జేయకూడదని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిల్స్, ఆన్‌లైన్ ఆఫర్ల కు స్పందించే ముందు వాటి నిజ స్వరూపాన్ని నిర్ధారించు కోవాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసానికి గురైన వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ అధికారులకు సమాచారం అందించాలని సీఐ ఎం. రవీందర్ ప్రజలకు సూచించారు. ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడం, సురక్షితమైన డిజిటల్ వినియోగంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

## రెవెన్యూ, గృహ నిర్మాణ కార్యక్రమాలపై మంత్రి సమీక్ష

**నిజామాబాద్, ఆగస్టు 22 )** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన రెవెన్యూ అంశాలు, గృహ నిర్మాణ కార్యక్రమాల ప్రగతిపై మంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖల అధికారులతో శాఖల వారీగా పురోగతిని సమీక్షించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్, స్పెషల్ సెక్రటరీ రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ సంస్థ ఎండీ గౌతమ్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లా కలెక్టర్లు భవేష్ మిశ్రా, ఆశిష్ సాంగ్వాన్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మెయిన్ రోడ్డు విస్తరణకు అధికారుల పరిశీలన





- **ఎమ్మెల్యే చొరవతో త్వరలోనే పనులు ప్రారంభం**
- **రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా.**

**రామాయంపేట, ఆగస్టు 22 (సిరి న్యూస్)**

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మెయిన్ రోడ్డు విస్తరణకు సంబంధించి శనివారం అధికారుల పరిశీలన జరిగింది. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు సహకారంతో రహదారి విస్తరణ పనులను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా తెలిపారు. మెయిన్ రోడ్డు విస్తరణలో భాగంగా పనులను పర్యవేక్షించేందుకు డీటీసీపీ ఆర్‌డీ స్వప్నారెడ్డి రామాయంపేటకు రాగా, చైర్‌పర్సన్ లావణ్య నాగరాజు ఆమెకు రహదారి విస్తరణకు సంబంధించిన వివరాలను దగ్గరుండి వివరించారు. పట్టణంలో మెయిన్ రోడ్డు విస్తరణ ఆవశ్యకత, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, చేపట్టాల్సిన పనులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు సహకారంతో మెయిన్ రోడ్డు విస్తరణ పనులను త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మెయిన్ రోడ్డు విస్తరణ పూర్తయితే పట్టణంలో రాకపోకలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తగ్గే అవకాశం



ఉంటుందని తెలిపారు. పట్టణ అభివృద్ధికి, ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు, మద్దెల మాధవి రమేష్, బైరం స్వప్న కుమార్, దాకి శ్యామల స్వామి, దేవుని రంజిత్, గూగులోతు రవి, పుట్టి సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల స్వామి ఉన్నారు. మెదక్ అంబేద్కర్ చౌరస్తా నుంచి రామాయంపేట పోస్ట్ ఆఫీస్ వరకు ఉన్న ప్రధాన రహదారిని ఆమె పరిశీలించి, రోడ్డు విస్తరణకు సంబంధించిన అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చట్ట నిబంధనల ప్రకారం రహదారిని 40 అడుగుల మేర విస్తరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. గత 30 సంవత్సరాలుగా ప్రధాన రహదారి సరైన అభివృద్ధికి నోచుకోకపోవడంతో వాహనదారులు, వ్యాపారులు, పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మున్సిపల్ పాలకవర్గం పేర్కొంది. ఇప్పటికే రోడ్డు అభివృద్ధి కోసం నిధులు మంజూరైనప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంతో సమస్య కొనసాగుతూ వస్తోందని తెలిపింది. ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రత్యేక చొరవతో రోడ్డు విస్తరణకు చర్యలు వేగవంతం చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య నాగరాజు గుప్తా తెలిపారు. రీజినల్ డైరెక్టర్ స్వప్నారెడ్డి పరిశీలన అనంతరం అవసరమైన ప్రక్రియను పూర్తి చేసి త్వరలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాన రహదారి విస్తరణ పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఫోటో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి..





- **అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అందించాలి**
- **టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి వినతి**

**సంగారెడ్డి, ఆగస్టు 22 (సిరి న్యూస్):**

ఫోటో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి, అర్హులైన వారికి ప్రభుత్వం అండగా నిలవాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏకే ఫైసల్ కోరారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఫోటో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా సమస్యలను వేగంగా వెలుగులోకి తీసుకురావడంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర కీలకమని బండారు యాదగిరి అన్నారు. స్పాట్ ఫోటోల కోసం ఫోటో జర్నలిస్టులు ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలను సమాజం దృష్టికి తీసుకురావడంలో కీలకంగా పనిచేస్తున్నారని చెప్పారు. దశాబ్దాలుగా పనిచేస్తున్న పలువురు ఫోటో జర్నలిస్టులకు ఇప్పటికీ కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రమాదాలు లేదా అనారోగ్య సమయంలో వైద్య ఖర్చుల కోసం హెల్త్ కార్డులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫోటో జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సానుకూలంగా స్పందించారు. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ఏదైనా సమస్య ఎదురైతే తనను సంప్రదించాలని, తన పరిధిలో చేతనైనంత మేరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, డీపీఆర్వో విజయలక్ష్మి , జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు వైద్యనాథ్, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏకే ఫైసల్‌ను ఫోటో జర్నలిస్టుల సంఘం నాయకులు సన్మానించి మెమెంటోలు అందజేశారు.

# గుమ్మడిదలలో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి కృషి

- **మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్‌కు ముదిరాజ్ సంఘం వినతి**
- **సానుకూలంగా స్పందించిన చైర్మన్**

**గుమ్మడిదల, ఆగస్టు 22 (సిరి న్యూస్):**

మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడిదలలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించాలని కోరుతూ గుమ్మడిదల ముదిరాజ్ సంఘం సభ్యులు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌కు, మున్సిపల్ కౌన్సిలర్లకు వినతిపత్రం సమర్పించారు. గుమ్మడిదల పరిధిలో పెద్దమ్మ తల్లి ఆలయం లేకపోవడంతో ముదిరాజ్ సంఘం సభ్యులతో పాటు భక్తులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందువల్ల పట్టణంలో ఆలయ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి తమ కుల ఆరాధ్య దైవమని, గుమ్మడిదలలో ప్రత్యేకంగా ఆలయం నిర్మిస్తే ముదిరాజ్ సంఘం సభ్యులతో పాటు అన్ని వర్గాల భక్తులకు ఆధ్యాత్మికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి మున్సిపల్ పరిధిలో అనువైన స్థలాన్ని కేటాయించాలని, నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని చైర్మన్‌ను విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆలయ నిర్మాణానికి అవసరమైన నిధులను దాతల సహకారంతో సమకూర్చుకునే విధంగా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధుల తరఫున సహకారం అందించాలని కోరారు. ఆలయ నిర్మాణం పూర్తయితే భక్తులకు పూజలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉంటుందని, భవిష్యత్ తరాలకు కూడా పెద్దమ్మ తల్లి ఆధ్యాత్మిక ప్రాధాన్యతను చాటిచెప్పేలా



ఆలయం నిలుస్తుందని సంఘం సభ్యులు పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం ముదిరాజ్ సంఘం సభ్యులు చేసిన విజ్ఞప్తిని సానుకూలంగా స్పందించారు. మున్సిపల్ పరిధిలో ఆలయ నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించే అంశంపై అధికారులతో చర్చిస్తామని తెలిపారు. ప్రజల విశ్వాసాలు, ఆధ్యాత్మిక అవసరాలకు అనుగుణంగా ఆలయ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టే విధంగా నా వంతు కృషి చేస్తారని తెలిపారు. ముదిరాజ్ సంఘం సభ్యుల సహకారంతో ఆలయ నిర్మాణం ముందుకు సాగేలా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ముదిరాజ్ సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం..

- అమీన్పూర్ ను అభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- రూ.8.19 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..
- కాలనీల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ తో కలిసి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.



**అమీన్ పూర్ ఆగష్టు 22 సిరి న్యూస్**

అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని ప్రణాళికాబద్ధమైన అభివృద్ధితో ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, కాలనీల్లో నెలకొన్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తాము, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సమన్వయంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. శనివారం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని రాజేంద్ర రెడ్డి కాలనీ, సాయి అంబిక కాలనీ, పిఎన్ఆర్ కాలనీ, నరేంద్ర నగర్ కాలనీ, సాయిరామ్ ఎంక్లేవ్, శంకర్ గ్రీన్ హోమ్స్, బృందావన్ టీచర్స్ కాలనీ, నవ్య నందనవనం కాలనీ, నర్రేగూడెం రాజీవ్ గృహకల్ప కాలనీలలో ఎమ్మెల్యే జిఎంఆర్ తో కలిసి పర్యటించిన అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రూ.8.19 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అమీన్పూర్ పరిధిలో దశాబ్దాలుగా కొనసాగుతున్న మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. ఇప్పటికే అనేక ప్రాంతాలకు తాగునీటి సరఫరా అందిస్తున్నామని, కొత్తగా ఏర్పడుతున్న కాలనీలకు సైతం తాగునీటిని అందించేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్,మాజీ ఎంపీపీ దేవానందం, డిఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్ కృష్ణ,ఉపేందర్ రెడ్డి, కొల్లూరి చంద్రకళ గోపాల్, కొల్లూరి మల్లేష్, బిజిలి రాజు, నవనీత జగదీష్, బోయిని బాలమణి బాలరాజు, యూసుఫ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యూనుస్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, నల్ల మాధవరెడ్డి, తుమ్మల ప్రతాప్ రెడ్డి,మకాం మల్లేష్, బాల్ రెడ్డి,చంద్రశేఖర్,నరసింహ రెడ్డి,ఐలాపూర్ నర్సింగ్ రావు,శ్రీనివాస్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు జేకే ఫెన్నార్‌లో ఎగిరిన సీఐటీయూ జెండా

- కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం అవసరం
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే. రాజయ్య, పి. పాండురంగారెడ్డి

**రామచంద్రపురం (పటాన్ చెరు), ఆగస్టు 22 (సిరి న్యూస్):**



పారిశ్రామిక ప్రాంతంలోని జేకే ఫెన్నార్ పరిశ్రమ వద్ద సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. సీఐటీయూ యూనియన్ అధ్యక్షుడు, రాష్ట్ర కమిటీ సభ్యుడు కే. రాజయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో కార్మికుల సమస్యలు, హక్కులపై నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా కే. రాజయ్య, పి. పాండురంగారెడ్డి మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, యాజమాన్యాలకు లొంగకుండా పనిచేసే కార్మిక సంఘంగా సీఐటీయూ కొనసాగుతోందని అన్నారు. కార్మికులు ఐక్యంగా ఉంటే తమ సమస్యలను సాధించుకోవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్‌లపై కార్మికులకు అవగాహన కల్పించడంలో సీఐటీయూ ముందుంటుందని చెప్పారు. జేకే ఫెన్నార్ పరిశ్రమలో చాలా కాలంగా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, రాబోయే యూనియన్ ఎన్నికల్లో సీఐటీయూను గెలిపించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. సభలో శాండ్విక్ నాయకులు ప్రదీప్, కిర్బీ నాయకులు లఖాన్, అగర్వాల్ నాయకులు రామకృష్ణ, జేకే ఫెన్నార్ నాయకులు సాంబయ్య, రాజ్‌కుమార్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జేకే ఫెన్నార్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, బాబు, రాథోడ్, నాయక్, ధర్మారావు, హర్షతో పాటు వివిధ పరిశ్రమల నాయకులు పాల్గొన్నారు.

# సవాలు విసిరినా రాని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల





- చండూరులో తీవ్ర చర్చనీయాంశమైన మాజీ ఎమ్మెల్యే గైర్హాజరు
- మాట నిరూపించుకున్న చైర్మన్ కోడి శ్రీనివాసులు.

**చండూరు, ఆగస్టు 22 ( సిరి న్యూస్):**

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపై చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు విసిరిన ప్రమాణాల సవాలు స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బీఆర్ఎస్ ధర్నా కార్యక్రమంలో మున్సిపాలిటీలో అవినీతి జరిగిందని, కౌన్సిలర్లు, చైర్మన్ లంచాలు తీసుకున్నారని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన ఆరోపణలను కౌంటర్ చేస్తూ చైర్మన్ కోడి శ్రీనివాసులు శనివారం ఉదయం 9:00 గంటలకు చండూరు శిర్దపల్లి రోడ్డులోని శ్రీ అంజనేయ స్వామి ఆలయంలో ప్రమాణానికి రావాలని సవాలు విసిరిన సంగతి తెలిసిందే. అయితే, మున్సిపల్ చైర్మన్ సవాలు చేసిన సమయానికి ఆలయం వద్దకు కోడి శ్రీనివాసులుతో పాటు పాలకవర్గం, వర్తకులు, వ్యాపారస్తులు చేరుకుని ప్రమాణానికి సిద్ధమవ్వగా, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాత్రం హాజరుకాకపోవడం గమనార్హం. ఈ సందర్భంగా మాట్లాడిన స్థానిక నాయకులు, తమపై చేసిన అవినీతి ఆరోపణలు నిరూపించేందుకు లేదా స్వామివారి ముందర ప్రమాణం చేసేందుకు కూసుకుంట్ల వెనుకాడారని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాకపోవడం ద్వారా ఆయన చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదని తేలిపోయిందని, ప్రజలు ఆయన మాటలను ఇకపై నమ్మరని వ్యాఖ్యానించారు. ఆధారాలు లేని ఆరోపణలు చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వెంటనే మునుగోడు నియోజకవర్గ ప్రజలకు, మున్సిపల్ పాలకవర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, కౌన్సిలర్లు కలిమికొండ పారిజాత జనార్ధన్, బుషిపాక వాసు, కోడి సుష్మ వెంకన్న,కటకం రమేష్,కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, కల్లెట్ల మారయ్య చంద్రకళ, షరీఫ్, మొగుదాల వెంకన్న, మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ ఐతరాజు మల్లేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి వెంకటేష్ యాదవ్, మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ కన్నబోయిన నాగరాజు, భీమనపల్లి శేఖర్, కారింగు రామ్మూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు పందిరి రాధా, గంట యాదయ్య, చిట్టిపోలు మహేష్, బొమ్మ కంటి ఆంజనేయులు, ఏకాలపు ఆంజనేయులు, కోయగూర చక్రి, నల్ల కృష్ణయ్య, జూలూరు వెంకటేశం, పున్న సైదులు, స్థానిక వైన్ షాప్ యజమానులు, పండ్లబండి వ్యాపారస్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు కేసుల తీరుతెన్నులపై జాతీయ సదస్సు..

- రెండు రోజుల సమావేశాన్ని నిర్వహించిన గీతం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ

**రామచంద్రపురం(పటాన్చెరు), ఆగస్టు 22 (సిరి న్యూస్):**




అబద్ధపు కేసుల తీరుతెన్నులను పరిశీలించి, వాటిపై తగిన మార్గదర్శకత్వం అందించేందుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి.) ఆధ్వర్యంలో ఆగస్టు 21, 22 తేదీల్లో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించారు. యుగాంతర్, ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ) హైదరాబాద్, భూమిక ఉమెన్స్ కలెక్టివ్ సహకారంతో ఈ సదస్సు జరిగింది. భారతీయ మహిళా హక్కుల న్యాయవాది, కార్యకర్త, రచయిత్రి, మజ్లిస్ సహ వ్యవస్థాపకురాలు ఫ్లావియా ఆగ్నెస్ కీలకోపన్యాసం చేశారు. గృహ హింస, లింగ సమానత్వం వంటి అంశాల్లో తప్పుడు కేసులపై ఉన్న ఆందోళనలను ఆమె ప్రస్తావించారు. సదస్సులో న్యాయ, దర్యాప్తు ప్రక్రియలపై తప్పుడు కేసుల ఆరోపణల ప్రభావం, మహిళల ఫిర్యాదులు–దర్యాప్తు, ప్రజా చర్చలో తప్పుడు కేసులు వంటి అంశాలపై పరిశోధకులు పత్రాలు సమర్పించారు. వివాహ చట్టం, పోక్సో, మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, అత్యాచారం, గృహ హింస తదితర అంశాలకు సంబంధించిన కేసులపై పరిశోధనలను వివరించారు. 'పోలీసు ఫిర్యాదుల అనుభావికత', 'తప్పుడు కేసుల చర్చ' అంశాలపై ప్యానెల్ చర్చలు నిర్వహించారు. న్యాయవాదులు, పరిశోధకులు, పాత్రికేయులు, కార్యకర్తలు పాల్గొని చట్టపరమైన, సామాజిక అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. జస్టిస్ ముక్తా గుప్తా, వసుధా నాగరాజ్‌తో ప్రత్యేక సంభాషణ నిర్వహించారు. సదస్సులో 'ఎ నైట్ ఆఫ్ ఫెమినిస్ట్ షార్ట్ ప్లేస్', 'విక్రమ్–బేతాల్' పేరుతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో భారత మాజీ రాయబారి, కె.ఎస్.పి.పి. డీన్ సయ్యద్ అక్బరుద్దీన్ ప్రారంభోపన్యాసం చేశారు. విద్యావేత్తలు, న్యాయవాదులు, పరిశోధకులు, కార్యకర్తలు, విద్యార్థులు సదస్సులో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి





**వెల్దుర్తి ఆగస్టు 22 (సిరి న్యూస్ ):**

వెల్దుర్తి మండల కేంద్రంలో గల వెల్దుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం నాడు జిల్లా వైద్యాధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ కుమార్ సందర్శించారు. మండలంలో అందుతున్న వైద్య సేవల గురించి ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవను అందించాలని సిబ్బందికి ఆదేశించారు. త్వరలోనే వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మొబైల్ ఎక్రేస్ స్కానింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మండల పరిధిలోని రోగులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పి హెచ్ సి లో ఉన్న సిబ్బంది కొరతను త్వరలోనే పరిష్కరించి పూర్తిస్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేస్తానన్నారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్యం ఆరోగ్య సేవలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఇన్చార్జి డిప్యూటీ డి ఎం & హెచ్ ఓ డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శిరీష, డిప్యూటీ కార్యాలయ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణం లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

- నంబర్ ప్లేట్లు లేని 50 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.
- యజమానులతో అప్పటికప్పడే వాహనాలకు నెంబర్ ప్లేట్స్ వేయించిన సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు
- సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22 సిరి న్యూస్:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు శనివారం ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 50 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా వాహన యజమానులతో అప్పటికప్పుడే వాహనాలకు నంబర్ ప్లేట్లు వేయించి, నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టారు. అనంతరం పట్టుబడిన వాహనదారులకు ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ"వాహనదారులు, పౌరులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. వాహనానికి నంబర్ ప్లేట్ లేకపోతే ఏదైనా ప్రమాదం లేదా నేరం జరిగినప్పుడు వాహనాన్ని గుర్తించడం చాలా కష్టమవుతుంది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నంబర్ ప్లేట్లను అమర్చుకోవాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.

## విద్యుత్ ఘాతంతో పాడి గేదె మృతి

**అనంతగిరి, ఆగస్టు 22 (సిరి న్యూస్):**



మేతకు వెళ్లిన పాడి గేదె ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన విషాద సంఘటన అనంతగిరి మండలం పాలవరం ఆవాస గ్రామమైన రంగయ్య గూడెంలో శనివారం చోటుచేసుకుంది. రంగయ్యగూడెంకు చెందిన పప్పుల సీతారామయ్యకు చెందిన పాడి గేదె శనివారం అమీనాబాద్ గ్రామ పొలాల వద్ద మేతకు వెళ్లింది. పొలాల మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలోకి వెళ్లిన పాడి గేదె ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ప్రతి రోజు 6 నుండి 8 లీటర్ల పాలు ఇచ్చే ఈ గేదెను ఇటీవలే రూ.1,50,000 వెచ్చించి కొనుగోలు చేసినట్లు రైతు తెలిపారు. పాడి పరిశ్రమపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారణమైన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ చర్యలు లేకపోవడమే ప్రమాదానికి కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మృతి చెందిన గేదెకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత రైతు అధికారులను కోరుతున్నారు.

# అబద్ధపు కేసుల తీరుతెన్నులపై సదస్సు






- రెండు రోజుల సమావేశాన్ని నిర్వహించిన గీతం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ

**పటాన్ చెరు, ఆగస్టు 22, (సిరి న్యూస్)**

అబద్ధపు కేసుల తీరు తెన్నులను పరిశీలించి, తగిన మార్గదర్శనం చేసేందుకు గాను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి.) ఆగస్టు 21–22 తేదీలలో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించింది. యుగాంతర్, ఇంటర్నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐ ఐటీ) హైదరాబాద్, భూమిక ఉమెన్స్ కలెక్టివ్ సంయుక్త సహకారంతో నిర్వహించిన ఈ సదస్సులో భారతీయ మహిళా హక్కుల న్యాయవాది, కార్యకర్త, రచయిత్రి, మజ్లిస్ (MAJLIS) సహ వ్యవస్థాపకురాలు ఫ్లావియా ఆగ్నెస్ కీలకోపన్యాసం చేశారు. న్యాయ, న్యాయవాద రంగాలలో తనకున్న విస్తృత అనుభవాన్ని ఉపయోగించి, ఆమె ముఖ్యంగా గృహ హింస, లింగ సమానత్వం వంటి రంగాలలో తప్పుడు కేసుల భావన చుట్టూ ఉన్న ఆందోళనలను ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సదస్సులో తప్పుడు కేసుల ఆరోపణల చుట్టూ ఉన్న సంక్లిష్టతలను, న్యాయ, దర్యాప్తు ప్రక్రియలపై వాటి ప్రభావాన్ని పరిశీలించే పరిశోధన పత్రాలను సమర్పించారు. ఇందులో భాగంగా, 'చట్టపరమైన కేసులు, న్యాయ ప్రక్రియలు', 'మహిళల ఫిర్యాదులు, దర్యాప్తు ప్రక్రియలు', 'ప్రజా చర్చలో తప్పుడు కేసులు' వంటి అంశాలను చర్చించారు. వివాహ చట్టం, పోక్సో (POCSO) కేసులు, మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, అత్యాచార కేసులు, అఘాయిత్యాల నివారణ చట్టం, గృహ హింస చట్టాలలో తప్పుడు కేసుల సమాచారం, కథనాలను పరిశీలిస్తూ పరిశోధకులు పత్రాలను విశదీకరించారు. ఈ సదస్సులో 'అన్నింటినీ అనుసంధానించడం: పోలీసు ఫిర్యాదుల అనుభావికత', 'తప్పుడు కేసుల చర్చ' అనే అంశాలపై ప్యానెల్ చర్చలు కూడా జరిగాయి. ఈ సమస్య చట్టపరమైన, సామాజిక కోణాలను చర్చించడానికి న్యాయవాదులు, పరిశోధకులు, పాత్రికేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జస్టిస్ ముక్తా గుప్తా, వసుధా నాగరాజ్ తో జరిపిన సంభాషణతో కూడిన ఒక ప్రత్యేక సమావేశం ఈ చర్చలను మరింత సుసంపన్నం చేసింది. జస్టిస్ గుప్తా తన అనుభవం, నైపుణ్యాన్ని ఉపయోగించి ఈ సమస్యలపై న్యాయపరమైన దృక్పథాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో 'ఎ నైట్ ఆఫ్ ఫెమినిస్ట్ షార్ట్ ప్లేస్'తో పాటు 'విక్రమ్–బేతాల్' అనే సాంస్కృతిక ప్రదర్శ నలు కూడా ఉన్నాయి. ఇవి లింగం, చట్టం, సమాజంపై ఒక సృజనాత్మక దృక్పథాన్ని అందించి, ఆలోచింపజేశాయి.




తొలుత, కె.ఎస్.పి.పి.కి చెందిన డాక్టర్ వసుధా కట్జు స్వాగతోపన్యాసం చేయగా, భారత పూర్వ రాయబారి, కె.ఎస్.పి.పి. డీన్ సయ్యద్ అక్బరుద్దీన్ ప్రారంభోపన్యాసం చేశారు. కె.ఎస్.పి.పి.కి చెందిన గాయత్రి కెఝువత్ వందన సమర్పణ చేశారు. ఈ సదస్సు విద్యావేత్తలు, న్యాయవాదులు, పరిశోధకులు, కార్యకర్తలు, విద్యార్థులను ఒకచోట చేర్చి, తప్పుడు కేసులు అనే భావనను, చట్టంలోనూ, ప్రజా చర్చలలోనూ అటువంటి కథనాలు ఏవిధంగా ప్రచారంలో ఉన్నాయి, వాటిని ఎలా అర్థం చేసుకుంటున్నారు అనే అంశాలను విమర్శనాత్మకంగా పరిశీలించడానికి ఒక అంతర్–విభాగ వేదికను అందించింది. ఈ సమావేశం విలువైన అంతర్దృష్టులను అందించినందుకు, అలాగే సంభాషణ, అభ్యసనానికి అవకాశాన్ని కల్పించినందుకు ఇందులో పాల్గొన్నవారు ప్రశంసించారు.

# రేగులగడ్డ సబ్ స్టేషన్ వద్ద రైతుల ధర్నా

**నిడమనూరు,ఆగస్ట్22,సిరి న్యూస్:**

నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని రేగులగడ్డ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సనవారం రాత్రి రైతులు ధర్నా చేపట్టారు. సబ్ స్టేషన్ పరిధిలో గత వారం రోజులుగా తీవ్ర విద్యుత్ సంక్షోభం నెలకొంది. రైతుల వ్యవసాయ పంపుసెట్లకు త్రీ ఫేజ్ కరెంటును అందించడంలో సబ్ స్టేషన్ నిర్వాహకులు తీవ్ర అలసత్వం వహిస్తూ, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ కోతలు విధిస్తున్నారు. దీంతో ఆగ్రహించిన ఐదు గ్రామాల రైతులు శనివారం రేగులగడ్డ సబ్ స్టేషన్ ముట్టడించి, విద్యుత్ అధికారులకు వ్యతిరేకంగా భారీ ధర్నా నిర్వహించారు. వరి నాట్లు వేసి నెల రోజులు కావస్తున్న తరుణంలో, సరిపడా నీరు అందక పొలాలు నిలువునా ఎండిపోతున్నాయి. గత వారం రోజులుగా రోజుకు రెండు మూడు గంటలు కూడా త్రీ ఫేజ్ కరెంటు ఇవ్వకపోవడంతో పంపుసెట్లు నడవక పంటలు కనుమరుగవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రేగులగడ్డ, నారమ్మ గూడెం, వల్లభాపురం, కక్కయ్య గూడెం, అన్నారం క్యాంప్,, తదితర పరిసర ఐదు గ్రామాల నుంచి వందలాది మంది రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ముఖ్య డిమాండ్:** తమకు రోజుకు కనీసం 12 గంటల నిరంతర త్రీ ఫేజ్ కరెంటు సరఫరా చేయాలని రైతులు తీవ్రంగా డిమాండ్ చేశారు.



**ప్రభుత్వానికి రైతుల విజ్ఞప్తి....**

పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే సమయంలో విద్యుత్ నిలిపివేత వల్ల కోలుకోలేని నష్టం జరుగుతోందని రైతులు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, సబ్ స్టేషన్ పరిధిలో త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, ఎండిపోతున్న పంటలను కాపాడి తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ నాయకుడి మృతి పట్ల బొల్లం మల్లయ్య యాదవ్ దిగ్భ్రాంతి.

**నడిగూడెం, ఆగస్టు 22 (సిరి న్యూస్):**

నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కలకొండ గురవయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ వెంటనే రత్నవరం గ్రామానికి చేరుకుని, గురవయ్య భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గురవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ



సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. గురవయ్య మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని, ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.కష్ట కాలంలో కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ గురవయ్య కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. గురవయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గురవయ్యకు నివాళులర్పించారు.

# మాతృత్వపు మధుర జ్ఞాపకాల వేడుక..

**హనుమకొండ, ఆగస్టు 22 :** గర్భిణీ మహిళల కోసం నిర్వహించిన సామూహిక శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అనురాగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, సీనియర్ సిటిజన్ ట్రైబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ కరుకాల అనితా రెడ్డి అన్నారు. లార్డు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అయ్యగారు వేదాంత కృష్ణమూర్తి–కవిత దంపతుల సహకారంతో భీమారం బొడ్రాయి సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు, ప్రసవం వరకు వైద్యుల సూచనలు పాటించాలని



తెలిపారు. అంగన్వాడీ టీచర్లు అందించే సలహాలు, సూచనలను కూడా క్రమం తప్పకుండా పాటించాలని సూచించారు. గర్భధారణ సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా, సానుకూల ఆలోచనలతో ఉండటం తల్లీబిడ్డల ఆరోగ్యానికి ఎంతో మంచిదని అన్నారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్ర పరిధిలోని ఐదుగురు గర్భిణీ మహిళలను పూలు, పండ్లు, స్వీట్లు, వస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించారు. మహిళల ఆరోగ్యం, మాతా–శిశు సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని డాక్టర్ అనితా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లార్డు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు డాక్టర్ నారగాని నరేశ్ గౌడ్, హనుమకొండ ట్రై సిటీ లయన్స్ క్లబ్ కార్యదర్శి మెరుగు రవీందర్ గౌడ్, మహిళా శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ పి. స్వరూప, సూపర్వైజర్ ఎస్. కల్పన, అంగన్వాడీ టీచర్ సంఘాల కిరీటి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఫర్ సేవా సేవలు అభినందనీయం

### తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కే రవీందర్ గౌడ్



**బొంరస్ పేట మండలం, ఆగస్టు,22**

యూత్ ఫర్ సేవ సహకారంతో చెట్టుపల్లి తండా యందు కేజీబీవీలో విద్యార్థినులకు తాగునీటి సౌకర్యార్థం ఆర్వో ప్లాంటును ఏర్పాటుచేసి శనివారం ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కే రవీందర్ గౌడ్ మాట్లాడుతూ,, గ్రామీణ ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు మంచినీరు అందించినందుకు గాను యూత్ ఫర్ సేవా సభ్యులు సతీష్ రంగంపేట మరియు పుండరీకాక్ష అదే విధంగా సర్వీస్ ఫోర్స్ ప్రతినిధులు సంతోష్ రెడ్డి జైపాల్ మరియు ఆదిల్ గౌతములకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు 330 మంది విద్యార్థులు హాస్టల్ లో ఉండి చదువుతున్న విద్యార్థులకు ఎస్ ఓ రాధికా మేడం కోరిక మేరకు ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు 330 మందికి ఆంగ్ల డిక్షనరీలను మరియు 55 మందికి మంచినీటి స్టీల్ బాటిల్స్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## మత్స్యగిరిగుట్టకు బస్సు సర్వీసు ఏర్పాటు



**వలిగొండ ఆగస్టు 22** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి నిత్యం వచ్చే భక్తుల సౌకర్యం కొరకు దిల్ సుఖ్ నగర్ నుండి చౌటుప్పల్ మీదుగా బస్ సర్వీసును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ వెంకటాపురం సర్పంచ్ కర్ణకంటి కలమ్మ యాదయ్య వేములకొండ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం ఆలయ ధర్మకర్తలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు మండల కో ఆప్షన్ మాజీ మెంబర్ ఎస్కే రసూల్ కసిరబోయిన లింగయ్య నరసింహ ఎలగందుల కృష్ణమూర్తి కొత్త వెంకటేశం అరూరు గ్రామ ప్రజలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన..

### గ్రంథాలయ చెర్మెన్ వార్ల విజయకుమార్,మున్సిపల్ చైర్మెన్ నాగులపల్లి నరేందర్



**కోస్గి మున్సిపల్, ఆగస్టు,22 కోస్గి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల దుకాణాల రేషన్ కార్డులను కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేసింది.శనివారం కోస్గి మున్సిపల్ పరిధిలోని 3వ చౌకధరల దుకాణంలో లబ్ధిదారులకు కార్డులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్,మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్ లు అందించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వినియోగదారులకు అందుబాటులో ఉండేవిధంగా రేషన్ కార్డుల స్థానములో కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకువచ్చిందని అన్నారు.కోస్గి మున్సిపల్ లోని 16 వార్డులో నూతన స్మార్ట్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తూము భీంరెడ్డి, మాస్టర్ శ్రీనివాస్, యెనుగుండ్ల గాయత్రి, బాలేష్, భానునాయక్, సోమశేఖర్, ఫిరోజ్, ఆర్ ఐ సుభాష్ రెడ్డి, రేషన్ డీలర్ చికినే అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఐవీ/ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం: కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, ఆగస్టు 22:** హెచ్ఐవీ /ఎయిడ్స్ నివారణకు విస్తృత అవగాహన, ముందస్తు పరీక్షలు, సకాలంలో చికిత్స అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. 'ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్–2026'లో భాగంగా ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వద్ద నిర్వహించిన బైక్ ర్యాలీని శనివారం ఆయన ప్రారంభించారు. ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు జిల్లా వ్యాప్తంగా 'ఎయిడ్స్ సురక్ష మాస్ క్యాంపెయిన్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని పీహెచ్సీల్లో హెచ్ఐవీ స్క్రీనింగ్ చేపట్టాలని, ముఖ్యంగా గర్భిణులు, క్షయ అనుమానితులకు తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పాజిటివ్‌గా నిర్ధారణైన వారి వివరాలను గోప్యంగా ఉంచి ఏఆర్టీ కేంద్రాల ద్వారా ఉచిత చికిత్స అందించాలని సూచించారు.

# యాలాల ఎంపిడిఓను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**యాలాల మండలం, ఆగస్టు,22**
యాలాల మండల అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చ.దేవనూర్ బిఆర్ఎస్ యువనాయకులు కిరణ్ ,మల్లేశం.యాలాల మండల ఎంపిడిఓ శ్రీనిజని శనివారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని పలు అభివృద్ధి పనులు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,మండలంలోని గ్రామాలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓని కోరడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.దేవనూర్ బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు కిరణ్ కుమార్,మల్లేశం, నర్సిములు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ పై కల్పిత రాతలు రాస్తే చరిత్ర క్షమించదు.

### సంగిశెట్టి క్రిస్టఫర్, ఫ్రీడమ్ ఫైటర్, సామాజిక కార్యకర్త.

**వలిగొండ, ఆగస్టు 22** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అవగాహన లేకుండా, కల్పిత విషయాలతో రచనలు చేయాలని చూస్తే చరిత్ర క్షమించదని, ప్రజలు కూడా క్షమించరని ఫ్రీడమ్ ఫైటర్, సామాజిక కార్యకర్త సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. మీడియాతో మాట్లాడుతూ దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, కల్పిత రాతలు రాయడం సరికాదన్నారు. అంబేద్కర్ మహనీయుడి చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పోషించిన కీలక పాత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు చేస్తే అవి కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని క్రిస్టఫర్ అన్నారు.

# కేంద్ర ప్రభుత్వం బీసీలను విస్మరిస్తే జాతీయ స్థాయిలో నిరసనలు చేపడతాం.

### నవంబర్ నెలలో పార్లమెంటుని ముట్టడిస్తాం.

### రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్.




**వలిగొండ ఆగస్టు 22** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ పాల్గొని వలిగొండ మండలం బిసి సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి సమక్షంలో ప్రెస్ మీట్ నిర్వహించి మీడియా ద్వారా మాట్లాడినారు. సెప్టెంబర్ నెల24న బీసీ సంఘాల ఆధ్వర్యంలో, బిసి కులాల జనగణన చేపట్టాలని జాతీయ స్థాయిలో శాంతి యుతంగా నిరసనలు, సెప్టెంబర్ 25న హైదరాబాదులో బీసీ సంఘాల సమక్షంలో ప్లీనరీ సమావేశాలు, నవంబరు నెలలో జాతీయస్థాయిలో బీసీ సంఘాల సమక్షంలో జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని మీడియా ద్వారా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్,యువజన సంఘం జిల్లా అధ్యక్షులు వరికుప్పల మధు, వలిగొండ పట్టణం యువజన సంఘం అధ్యక్షులు నానంచర్ల రమేష్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు పాటి కొండ విక్రమ్, యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు నరేష్ ప్రజాపతి, గూడూరు భాస్కర్, పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వం బీసీలను విస్మరిస్తే జాతీయ స్థాయిలో నిరసనలు చేపడతాం.

# ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందవద్దు: కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్, ఆగస్టు 22)** జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 3,340 మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఖరీఫ్-2025లో ఆగస్టు వరకు 20,758 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేయగా, ఖరీఫ్-2026లో ఇప్పటివరకు 19,045 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు తెలిపారు. మండలాల్లో ప్రతిరోజూ 1,000 నుంచి 1,500 బ్యాగుల వరకు అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. ఆగస్టు 7 నుంచి అమల్లోకి వచ్చిన FSS (Framework for Fertilizer Sale) యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ చేపడుతున్నామని తెలిపారు. అందుబాటులో ఉన్న ఎరువుల కంటే అధికంగా బుకింగ్ చేయడం, కొందరు రైతులు అవసరానికి మించి కొనుగోలు చేయడం వల్ల యాప్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌కు నివేదిక పంపినట్లు తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండేలా యాప్‌ను డివిజన్‌ల వారీగా ఎరువుల పంపిణీకి అనుగుణంగా తీర్చిదిద్దుతున్నామని, అవసరమైతే రైతులు ఇతర మండలాల్లోనూ ఎరువులు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందని చెప్పారు. రైతులు అవసరమైన మేరకే ఎరువులను బుక్ చేసుకొని, వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# వైద్యం చేసే చేతులే న్యాయం కోసం రోడ్డెక్కాయి...

- ఆయుష్ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి – గంట రవికుమార్
- పదేళ్లుగా అదే స్టైపెండ్.. పెరిగిన ఖర్చులు కనిపించవా?
- ఆయుష్ విద్యార్థుల పోరాటానికి బీజేపీ అండ.. న్యాయం జరిగే వరకు ఉద్యమం



**వరంగల్, ఆగస్టు 22** ఆయుష్ వైద్య విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న వివక్షను వెంటనే విడనాడాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు వ్యక్తిగత రాజకీయాలు, పదవుల పంపకాలపై చూపుతున్న శ్రద్ధను విద్యార్థుల సమస్యల పరిష్కారంపై చూపకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. వరంగల్‌లోని అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల హౌస్ సర్జన్లు, పీజీ వైద్య విద్యార్థులు తెలంగాణ ఆయుష్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక ధర్నా 19వ రోజుకు చేరుకుంది. శనివారం కళాశాల ప్రాంగణంలోని నిరసన శిబిరాన్ని గంట రవికుమార్ సందర్శించి విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. ఆయుష్ విద్యార్థుల పోరాటానికి బీజేపీ పూర్తి మద్దతు ఉంటుందని, న్యాయం జరిగే వరకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లోపతి వైద్యులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ఆయుష్ వైద్య విద్యార్థుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం దారుణమన్నారు. అల్లోపతి హౌస్ సర్జన్లకు నెలకు రూ.29,972 స్టైపెండ్ చెల్లిస్తుండగా, ఆయుష్ హౌస్ సర్జన్లకు కేవలం రూ.13,754 మాత్రమే చెల్లించడం అన్యాయమని మండిపడ్డారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 77 ప్రకారం ఆయుష్ విద్యార్థులకు నెలకు రూ.30 వేల స్టైపెండ్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ దానిని అమలు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. 2016లో నిర్ణయించిన స్టైపెండ్‌ను పదేళ్లుగా మార్చకపోవడం బాధాకరమని, పెరిగిన జీవన వ్యయాలకు అనుగుణంగా తక్షణమే స్టైపెండ్‌ను పెంచాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న స్టైపెండ్ బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆయుష్ విద్యార్థుల స్టైపెండ్ పెంపు కోసం అసెంబ్లీలో మాట్లాడారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పట్టించుకోకపోవడం విచారకరమని గంట రవికుమార్ విమర్శించారు. ఆయుష్ విద్యార్థులను రోడ్లపైకి తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే బీజేపీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. అల్లోపతి వైద్యులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ఆయుష్ విద్యార్థులకు న్యాయం చేయడంతో పాటు జీవో 77ను అమలు చేసి తగిన స్టైపెండ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, బైరి నాగరాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బైరి మురళీకృష్ణ, బైరి శ్యాంసుందర్, ఎరుకల రఘునారెడ్డి, మీడియా కన్వీనర్ అంకాల జనార్ధన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మదాసు రాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల శ్రవణ్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, జిల్లా నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, జన్ను ప్రభాకర్, ఇనుముల అరుణ్ కుమార్, మండల నాయకులు వైట్ల గణేష్, తమ్మిశెట్టి క్రాంతి కుమార్, సుంచు కేశవ్, పోశాల సతీష్, సుర శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు ఆదెపు రవిరామ్, వినయ్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించాలి:

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS
- కష్టపడి బాగా పని చేయాలి: ఎస్పీ
- ప్రతి ఒక్కరు సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలి.
- వార్షిక తనిఖీలో భాగంగా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.



**నారాయణపేట, ఆగస్టు,22**
నారాయణపేట: వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS శనివారం సమగ్రంగా తనిఖీ చేశారు.ముందుగా పోలీస్ సిబ్బంది పరేడ్‌ను నిర్వహించి వారి టర్న్‌అవుట్‌ను ఎస్పీ పరిశీలించారు.అనంతరం స్టేషన్ ఆవరణలో పరిశుభ్రతను పాటించాలని, ప్రహరీ చుట్టూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చే ప్రతి వ్యక్తికి రిసెప్షన్ వద్ద తగిన విధంగా స్పందించి, ఫిర్యాదులను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు ఫిర్యాదుదారులకు రసీదు అందించాలని ఆదేశించారు. స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, మాల్ఖానా, ఆయుధాగారం, వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది టర్న్‌అవుట్, క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధి నిర్వహణ, పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించి, సీసీటీవీ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని సూచించారు. రానున్న పండుగలను దృష్టిలో ఉంచుకుని, నేరాల నియంత్రణ కొరకు VPO's ప్రతి గ్రామంలో పర్యటిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించి కచ్చితంగా కనీసం 04 కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS మాట్లాడుతూ... ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని, ముఖ్యంగా CCTNS 2.0, e-Sakshya, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు, సోషల్ మీడియా మానిటరింగ్ వంటి అంశాల్లో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించడంతో పాటు నేరస్తుల కంటే ఒక అడుగు ముందుండేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు.డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వేగంగా పరిష్కరించేలా సేవలందించాలని ఆదేశించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ డాక్టర్ వినీత్ IPS మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో DCRB డీఎస్పీ మహేష్, సీఐ శివశంకర్,ఎస్సై సతీష్ రెడ్డి, SB ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, CCS ఎస్సై విజయ్ భాస్కర్,ఎస్సై-2 మన్యం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్‌రెడ్డి ప్రథమ వర్ధంతి

### సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు




**ఆలేరు, ఆగస్టు 22** సీపీఐ ఆలేరు మండల కార్యాలయంలో శనివారం సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సురవరం సుధాకర్‌రెడ్డి కమ్యూనిస్టు ఉద్యమానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ కార్మికులు, రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, సీపీఐ సీనియర్ నాయకులు పేరపు రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చౌడబోయిన పరుశురాములు, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు కందుల, ఏఐటీయూసీ మండల కో కన్వీనర్ గిరబోయిన స్వామి, భారత మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి మాధురి జానమ్మ, నాయకులు నర్సింహులు, స్వామి, రాజు, జాంగీర్‌బీ, హబీబ్ తదితరులు పాల్గొని సురవరం సుధాకర్‌రెడ్డికి నివాళులర్పించారు.

# ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలి

### సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి.



**వలిగొండ ఆగస్టు 22** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ బస్వాపురం ప్రాజెక్టులో ప్రస్తుతం నిల్వ ఉన్న నీటిని వదిలి బునాది గాని చెరువు ద్వారా వలిగొండ మండలం లో ఎండిపోతున్న పంట పొలాలను రక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,కందడి సత్తిరెడ్డి లు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కేర్చుపల్లి,మొగిలి పాక,తుర్కపల్లి గ్రామాల్లో ఆగస్టు 29,30,31 తేదీల్లో నిర్వహించనున్న సిపిఎం పాదయాత్ర కరపత్రాలను ఆవిష్క రించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీరు విడుదల చేయడం ద్వారా భువనగిరి,వలిగొండ మండలాల తో పాటు ఆ త్మకూరు, మోత్కూర్, అ డ్డ గూడూర్ మండలాలకు చెందిన పంట పొలాలకు నీరు అందుతుందని వెంటనే నీటిని విడుదల చేసి బునాదిగాని కాలువ ద్వారా రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితి ఏర్పడడంతో పాటు వేలాది రూపాయల ఖర్చులతో పంట పొలాలను వేసుకున్న రైతులకు భూగర్భ జలాల కొరతతో నీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయని వెంటనే ప్రభుత్వం స్థానిక భువనగిరి ఆలేరు ఎమ్మెల్యేలు స్పందించి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈనెల 29,30,31 తేదీల్లో భువనగిరి నుండి హైదరాబాద్ ఇందిరా పార్క్ వరకు జరుగు పాదయాత్ర, మహాధర్నాలో రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మొగిలి పాక గోపాల్, దయ్యాల మల్లేశం, పలుసం స్వామి,జక్క రాఘవరెడ్డి, కందగట్ల సాయి రెడ్డి, సల్ల ఐలయ్య, తుమ్మల సంజీవరెడ్డి,లోడే మల్లేశం,తుమ్మల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# స్పైసీ ఇడ్లీ.. పిల్లలకు తెగ నచ్చేస్తాయి..

ఇడ్లీ.. పిల్లలకు అస్సలు నచ్చని ఆహారంలో టాప్‌లో ఉంటుంది. తినే వాళ్లూ కూడా రోజూ వీటినే పెడితే.. ఎప్పుడూ ఇవే చప్పటి ఇడ్లీలు తినాలా..? అని విసుక్కుంటారు. తినడానికి అయిష్టత ప్రదర్శిస్తారు. అంతేకాకుండా రుచికరంగా ఏమైనా చేసి పెట్టచ్చు కదమ్మా.. అని అడుగుతారు. పిల్లలు ఇలా తరచూ అడుగుతున్నారా? అయితే ఈ స్పైసీ ఇడ్లీ రెసిపీ మీకోసమే. మీరు ఎప్పుడూ చేసే మామూలు ఇడ్లీలతోనే ఇంట్లో వాళ్లకీ నచ్చేలా కొత్తగా ఒక పదార్థాన్ని తయారు చేయచ్చు. ముఖ్యంగా పిల్లలు ఇష్టంగా తినేలా స్పైసీగా, ఈజీగా చేసి పెట్టచ్చు. ఉదయాన్నే ఇడ్లీలు తినడం నచ్చకపోయినా, సాయంత్రానికి ఇడ్లీలు మిగిలిపోయినా ఇలా స్పైసీ తవా ఇడ్లీలను తయారు చేసి పెట్టండి.ఈ రెసిపీ అందరికీ కచ్చితంగా నచ్చుతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్‌ట్‌గా, సాయంత్రం స్నాక్స్‌గా ఉపయోగపడే స్పైసీ తవా ఇడ్లీని ఎలా తయారు చేయాలో చూసేద్దాం రండి..

## కావాల్సినవి..

శనగపప్పు రెండు టేబుల్ స్పూన్లు
మినపపప్పు రెండు టేబుల్ స్పూన్లు
ఎండు కొబ్బరి ముక్కలు రెండు టేబుల్ స్పూన్లు
బియ్యం ఒక టేబుల్ స్పూన్
నవ్వులు ఒక టేబుల్ స్పూన్
మిరియాలు
ఎండు మిర్చీ 5 లేదా 6
పుట్నాలు
చింతపండు
ఇడ్లీలు
బటర్ లేదా నెయ్యి లేదా నూనె రెండు టేబుల్ స్పూన్లు
ఆవాలు 1/2 టీస్పూన్
జీలకర్ర 1/2 టీస్పూన్
కరివేపాకు తాళింపుకు సరిపడా
తరిగిన ఉల్లిపాయ ఒకటి
తరిగిన టమాటా ఒకటి
తరిగిన పచ్చిమిరపకాయలు రెండు
పసుపు 1/2 టీస్పూన్
కారం పొడి 1/2 టీస్పూన్
ఉప్పు రుచికి తగినంత
తరిగిన కొత్తిమీర

## తయారీ విధానం..

ముందుగా మనం రోజూ చేసుకున్నట్లే ఇడ్లీలను చేసి పక్కక్కు పెట్టుకోవాలి.

తరువాత శనగపప్పు, మినపపప్పు,పుట్నాలు ఎండు కొబ్బరి ముక్కలు, బియ్యం, నువ్వులు, ఎండిమిర్చీలు, మిరియాలు అన్నింటినీ ఒకదాని తర్వాత ఒకటి తీసుకుని వేయించాలి.

ఈ మసాలా దినుసులన్నీ చల్లారిన తర్వాత ఒక మిక్సీ జార్ లోకి తీసుకుని దాంట్లో చింతపండు వేసి మెత్తటి పౌడర్ లాగా చేసి పక్కక్కు పెట్టేయండి.

ఇప్పుడు మనం తయారు చేసుకున్న ఇడ్లీలను ముక్కలుగా కట్ చేసుకోవాలి. వీటిని పిల్లలకు నచ్చే విధంగా రకరకాల షేపుల్లో కట్ చేసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల పిల్లలు మరింత ఇష్టంగా తింటారు.

తరువాత ఒక ఫ్రైయింగ్ ప్యాన్ తీసకుని దాంట్లో రెండు టేబుల్ స్పూన్ల బటర్ లేదా నెయ్యి వేయాలి. ఇవి రెండూ లేకపోతే నూనె పోయండి.

నూనె వేడెక్కిన తర్వాత దాంట్లో ముక్కలుగా చేసుకున్న ఇడ్లీలను వేసి వేయించాలి. ఇడ్లీలు కాస్త క్రిస్పీగా, రంగు మారేంత వరకూ వేయించి పక్కక్కు పెట్టుకోవాలి.

తరువాత అదే ఫ్రైయింగ్ ప్యాన్లో ఒక టేబుల్ స్పూన్ నూనె లేదా నెయ్యి వేయాలి.

నెయ్యి వేడిక్కిన తర్వాత అందులో జీలకర్ర, ఆవాలు, కరివేపాకు వేసి వేయించాలి.

తరువాత దాంట్లోనే తరిగిన ఉల్లిపాయలు వేయాలి.

ఉల్లిపాయలు గోధుమ రంగులోకి మారేంతవరకూ వేయించుకున్న తర్వాత దాంట్లో పచ్చిమిర్చీ వేసి వేయించాలి.

పచ్చిమిర్చీ కూడా చక్కగా వేగిన తర్వాత దాంట్లో సన్నగా తరిగి పెట్టుకున్న టమాటాలు వేసి వేయించాలి.

టామాటాలను పూర్తిగా వేయించుకున్న తర్వాత దాంట్లో మనం మనం ముందుగా తయారు చేసుకున్న మసాలా పొడి, ఉప్పు వేసి బాగా కలపాలి.

వీటిని పచ్చి వాసన పోయేంత వరకూ వేయించిన తర్వాత ముక్కలుగా చేసి పక్కక్కు పెట్టుకున్న ఇడ్లీలను దీంట్లో వేయాలి.

మనం వేసుకున్న మసాలాలు అన్నీ ఇడ్లీలకు పట్టేంత వరకూ వాటిని ఫ్రై చేయాలి.

ఇడ్డీలు వేగిన తర్వాత రుచి చూసి ఉప్పు కారం తగ్గితే మరింత వేసుకువాలి. మిగిలిపోయిన ఇడ్లీలు అయితే పుల్లగా ఉంటాయి కనుక కాస్త ఎక్కువ మసాలాలు అసవరం అవుతాయని గుర్తుంచుకోండి.

ఇడ్లీలు చక్కగా వేగిన తర్వాత తరిగి పెట్టుకున్న కొత్తిమీరను వేసి స్టవ్ ఆఫ్ చేసేయండి.

అంతే స్పైసీగా ఉండే తవా ఇడ్లీ తయారయినట్లే. వేడి వేడిగా సర్వ్ చేసి తినేయచ్చు. పిల్లలకు బాక్సుల్లోకి కూడా పెట్టేయచ్చు.





# నోరు ఆరోగ్యంగా ఉండాలంటే.. ఇలా చేయండి

**నోరు ఆరోగ్యంగా ఉటే మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సుకు కృషి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. పొద్దున్నే లేచి బ్రష్ చేసుకున్న అనంతరం మౌత్‌వాష్‌తో నోరు పుక్కిలిస్తుంటారు. దంతాలు-చిగుళ్ల ఆరోగ్యానికి, నోటి దుర్వాసనను దూరం చేయడానికి ఈ ప్రక్రియ బాగా తోడ్పడుతుందంటున్నారు. నిపుణులు. సాధారణంగా మార్కెట్లో దొరికే మౌత్‌వాష్‌లలో ఉండే రసాయనాల గాఢత నోటి ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంటుంది. అందుకే మన వంటింట్లోనే దొరికే కొన్ని రకాల నూనెలతో నోటిని పుక్కిలించడం వల్ల నోరు శుభ్రపడడమే కాకుండా ఇతర ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.**



**ఆయిల్ పుల్లింగ్ ప్రక్రియతో ప్రయోజనాలు :** మన నోటిలో వందల కొద్ది సూక్ష్మక్రిములు ఉంటాయి. అందులో కొన్ని హానికరమైనవి ఉంటాయి. ఆ సూక్ష్మక్రిములు పంటి నొప్పి, చిగుళ్లకు సంబంధించిన వ్యాధులతో పాటుగా నోటి దుర్వాసనకు కారణమవుతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే ఆయిల్ పుల్లింగ్ ప్రక్రియ ఇలాంటి బ్యాక్టీరియాను తొలగించగలదని తాజాగా నిర్వహించిన కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. నోటిని మంచిగా శుభ్రపరచుకోకపోవడంతో నోటి ఇన్ఫెక్షన్లు, చిగుళ్లలో సమస్యల వల్ల నోటి దుర్వాసన రావడం కామన్ అని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ సమస్య నుంచి బయటపడటానికి మార్కెట్‌లో దొరికే మౌత్‌వాష్‌ల కంటే మన వంటింట్లో లభించే నూనెలే సమర్థంగా పనిచేస్తున్నట్లు మరో పరిశోధనలో వెల్లడైంది.

**ప్రతిరోజు ఆయిల్ పుల్లింగ్ :** చక్కెరకు సంబంధించిన ఆహార పదార్థాలు అధికంగా తీసుకోవడం, దంతాల మధ్య చిక్కుకున్న పదార్థాల అవశేషాలను తొలగించుకోకపోవడం వల్ల పళ్లు పుచ్చిపోవడం మనం గమనిస్తూనే ఉంటాం. ఇలాంటి సమస్య నుంచి విముక్తి లభించడానికి నిపుణులు సూచించే అద్భుతమైన చిట్కా ఆయిల్ పుల్లింగ్. ప్రతి రోజూ ఉదయాన్నే బ్రష్ చేసుకున్న తర్వాత ఆయిల్ పుల్లింగ్ చేయడం ద్వారా రంధ్రాలకు కారణమయ్యే బ్యాక్టీరియా నశిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొంతమందిలో చిగుళ్లలో వాపు, రక్తస్రావం లాంటి సమస్యలు తలెత్తుతాయి. అలాంటి వారు ఆయిల్ పుల్లింగ్‌తో ఉపశమనం పొందచ్చంటున్నారు నిపుణులు. దంతాల మీద పేరుకున్న పాచి, పసుపుదనాన్ని తొలగించడంతో పాటుగా పళ్లను మెరిపించడానికి ఈ పద్ధతి చక్కగా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఆయిల్ పుల్లింగ్ ప్రక్రియ వల్ల దవడ, మెడ కండరాలకు చక్కటి వ్యాయామం అందుతుందంటున్నారు. తద్వారా ఆయా భాగాల్లో ఏదైనా నొప్పి ఉంటే తగ్గిపోతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఆయిల్ పుల్లింగ్‌కు ఆలివ్, కొబ్బరి, నువ్వుల నూనెలు ఉత్తమ ఎంపిక. వీటిలో ఏదో ఒక దాన్ని ఎంచుకొని టేబుల్‌స్పూన్ నూనెను నోట్లోకి తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.ఆపై ఇరవై నిమిషాల పాటుగా మీరు తీసుకున్న నూనె నోట్లోని అన్ని మూలలకు వెళ్లేలా పుక్కిలిస్తూ ఉండాలి. ఈ క్రమంలో దీన్ని మింగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి. పని పూర్తయ్యాక ఆ నూనెను ఉమ్మివేయాలి. ఇక ఈ ప్రక్రియ ముగిసిన తరువాత ఏదైనా తినేముందు లేదా తాగే ముందు నోటిని శుభ్రపరచుకోవాలని, ఆ తర్వాతే ఆహారం తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఆహారం తీసుకున్న తర్వాత సైతం నోటిని శుభ్రపరచుకోవాలని సూచిస్తున్నారు.



# ఒత్తిడిని తగ్గించుకోవచ్చా..

మనస్సు ప్రశాంతంగా ఉండాలంటే ఏం చేయాలి? ఈ ప్రశ్నల గురించి అందరూ ఏదో ఒక సమయంలో ఆలోచిస్తారు. ఆరోగ్యకరమైన ఆహారమే వీటన్నింటికీ సరైన సమాధానమని తాజా సర్వేలో తేలింది.మానసిక ఆరోగ్యం కోసం క్లినికల్ ట్రైల్స్‌కి వచ్చిన డేటా ఆధారంగా కొంత మంది ఈ విషయంపై పరిశోధనలు చేశారు. సంతులిత ఆహారం తీసుకుంటే మానసిక ఆరోగ్యంతో పాటు ఒత్తిడి కూడా నియంత్రించుకోవచ్చని తేలింది. ఈ నివేదిక సైకోమెడిక్ మెడిసిన్‌లో ప్రచురితమైంది. ఆరోగ్యకర డైట్ మనుషుల మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. ఉత్సుకతపై ఎలాంటి ప్రభావం చూపించదు. నిర్ధిష్టమైన డైట్ తీసుకునే వాళ్లకి ఉపయోగపడుతుంది. అనవసరమైన ఆహారం తీసుకోవాల్సిన పనిలేదు. బరువు తగ్గడం, కొవ్వు నియంత్రణ, పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం లాంటి చర్యలతోనూ మానసిక ఆరోగ్యం కుదుటపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్స్‌కి బదులు పీచుపదార్థాలు ఎక్కువగా ఉండే కూరగాయలు తీసుకుంటే ఫలితం త్వరగా వస్తుందని ఫిర్త వెల్లడించారు





The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
ఆదివారం
ఆగస్టు -23-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 220
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4













- అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన స్టూడియోను పరిశీలించిన ప్రముఖులు
- సిరి దినపత్రిక మాదిరిగానే టీవీ సైతం ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవాలి
- ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య నమ్మకమైన వారధిగా నిలవాలని వక్తల ఆకాంక్ష
- సిరి టీవీ సీఎండీ శివ శంకర్ నేతృత్వంలో ప్రముఖులకు సన్మానం

# సిరి టీవీ గ్రాండ్ లాంచ్!

## ముద్రణా రంగం నుంచి దృశ్య మాధ్యమంలోకి..

### సంగారెడ్డిలో అట్టహాసంగా సిరి టీవీ, మీడియా హౌస్ ప్రారంభం

**మీడియా రంగంలో మరో కీలక అడుగు**

ఇన్నాళ్లూ నిస్వార్థంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ అవినీతిపరుల బరతం పట్టడమే లక్ష్యంగా అక్షర సమరం సాగించిన 'సిరి' దినపత్రిక.. ఇప్పుడు దృశ్య విప్లవంగా ప్రజల ముందుకు వచ్చింది. ముద్రణా రంగం నుంచి విజయవంతంగా టీవీ రంగంలోకి అడుగు పెడుతూ సంగారెడ్డి పట్టణ కేంద్రంలో 'సిరి టీవీ' మరియు మీడియా హౌస్‌ను శనివారం అత్యంత అట్టహాసంగా ప్రారంభించారు. ఈ వేడుకకు వివిధ రంగాల ప్రముఖులు, ప్రజాప్రతి నిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి నూతనంగా రూపుది ద్దుకున్న అత్యాధునిక స్టూడియోను పరిశీలించారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)















# సిరి టీవీ గ్రాండ్ లాంచ్!

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)

ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అతిథులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో 'సిరి' యాజమాన్యం ఎల్లప్పుడూ ముందే ఉండాలని ఆకాంక్షించారు. సమాజానికి ఉపయోగపడే నిజమైన, పారదర్శకమైన సమాచారాన్ని ప్రజలకు అందించాల్సిన బాధ్యత మీడియా సంస్థలపై ఉందన్నారు. సిరి దినపత్రిక ఏ విధంగానైతే ప్రజా సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి మార్గం చూపిందో, అదే రీతిలో 'సిరి టీవీ' సైతం నిష్పక్షపాత వార్తలతో ప్రజలకు అత్యంత వేగంగా చేరువ కావాలని ఆకాంక్షించారు.

## నిష్పక్షపాత జర్నలిజం..

సమాజంలో జరుగుతున్న వాస్తవాలను, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రతినిధులు, నిర్వాహకులు శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. పేరుతో పాటు స్వల్ప కాలంలోనే సొంతంగా అత్యాధునిక న్యూస్ ఛానల్ ఏర్పాటు చేసిన సిరి యాజమాన్యాన్ని పలువురు నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. 'సిరి' రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ, వాస్తవాలను ఎక్కడా రాజీ పడకుండా ప్రజలకు చేరవేస్తూ అగ్రగామిగా నిలవాలని కోరారు.

## సీఎండీ శివ శంకర్ నేతృత్వంలో సత్కారాలు...

సిరి టీవీ సీఎండీ శివ శంకర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను, ప్రముఖులను ఆప్యాయంగా పలకరించి ఘనంగా సన్మానించారు. అతిథులకు శాలువాలతో కప్పి, జ్ఞాపికలను అందించి ఘనంగా గౌరవించారు. సంస్థ అభివృద్ధికి, ప్రసారాల నాణ్యతకు తాము ఇచ్చే ప్రాధాన్యతను ఈ సందర్భంగా సీఎండీ వివరించారు.

## ప్రజల ఆదరణే లక్ష్యంగా ముందుకు

అక్షరంతో మొదలైన సిరి ప్రయాణం ఇప్పుడు దృశ్య మాధ్యమంగా ప్రతి ఒక్కరి ఇళ్లల్లోకి, డిజిటల్ స్క్రీన్‌లపైకి చేరబోతోంది. ప్రజా క్షేత్రంలో నిలబడి పోరాడే కథనాలతో, ఎప్పటికప్పుడు లైవ్ అప్‌డేట్స్‌తో దూసుకుపోవాలని, స్థానిక ప్రాంత సమస్యలను రాష్ట్రస్థాయిలో ఎలుగెత్తి చాటాలని నాయకులు సూచించారు. నూతన అధ్యాయాన్ని ప్రారంభించిన సిరి టీవీ యాజమాన్యానికి, పాత్రికేయ బృందానికి, సాంకేతిక వర్గానికి పలువురు హృదయపూర్వక అభినందనలు అందజేశారు.















# సిరి టీవీ ప్రారంభోత్సవ దృశ్య మాలిక























# సిరి టీవీ ప్రారంభోత్సవ దృశ్య మాలిక













